ఆంధ్రపత్రిక చందా వివరాలు

			విమానం ద్వారా
దినపత్రిక	0—12	—	0—16
ఆదివారం సంచిక	0—15	—	0—20
	పోస్టుద్వారా	—	ఏజెంటుద్వారా
1 సంవత్సరము	51—00	—	44—00
6 నెలలు	25—50	—	22—00
3 నెలలు	12—75	—	11—00
1 నెల	4—25	—	3—75

గమనిక :— మా న్యూస్ ఏజంట్ల వద్ద చందాలు ముందుగా చెల్లించువారికే పై రేట్లు వర్తించును.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 32

* ఆంధ్ర సచిత్ర వార పత్రిక *
ప్రతి శుక్రవారం
క్రొత్త శీర్షికలతో. వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదవండి !

విజయవాడ బుధవారం 3.5.1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు, 12 పైసలు

ఉత్పత్తి తగ్గినందున త్వరలో చెఱకుధర పెంపు

కేంద్రమంత్రి శ్రీ పిండే వెల్లడి: రాష్ట్రాలకు చక్కెర కోటాలో కోత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 2 :

చెరకు ధరను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకుంటుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ అన్నా సాహెబ్ పిండే ప్రకటించారు

సచివాలయంలో విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కేంద్రమంత్రి పంచదార ఉత్పత్తి తగ్గినందువల్ల రాష్ట్రాలకు కేటాయించవలసిన కోటా మరింతగా తగ్గించవలసివుంటుందని వివరించారు. చెరకుఉత్పత్తి విషయములో వర్షాభావం పరిస్థితులవల్ల ఆంధ్రలో పరిస్థితి కొంత క్లిష్టంగామారింది అని, 40 శాతం ఉత్పత్తి తగ్గినదని గత సం. రం దేశమంతా 35 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి కాగా ఈ యేడు 22 లక్షల టన్నులు మాత్రం ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడినదన్నారు.

గత నెల అన్ని రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం కోటా లక్షా ఎనభై వేల టన్నులు, కాని యికముందు యిది లక్షా ఇరవై లేదా 50 వేల టన్నులు కాగలదని ఆయన చెప్పారు.

విదేశాలకు ఎగుమతులు కూడా అవుచేయ సంకల్పించినట్లుగా కేంద్రమంత్రి చెప్పారు.

హైదరాబాద్‌లో సూడాన్ అధ్యక్షుడు

గవర్నర్, ముఖ్యమంత్రుల ప్రభృతుల స్వాగతం

హైదరాబాద్, మే 2: సూడాన్ అధ్యక్షుడు సత్యుల్ ఖత్మీయిల్ ఎల్ అజ్హారీ ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీనుంచి ఇక్కడ బేగంపేట విమానాశ్రయానికి వచ్చినప్పుడు ఘన స్వాగతం ఇవ్వబడింది.

ఉదయం 10.40 గంటలకు రావలసిన సూడాన్ అధ్యక్షుని విమానం నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీదుగావచ్చినందున 35 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. కేంద్ర జల విద్యుత్‌సంఘం సభ్యుడు శ్రీ ఎన్. ఎ. రహ్మాన్ ప్రాజెక్టు వివరాలను సూడాన్ అధ్యక్షునికి వివరించారు.

గవర్నర్ శ్రీ భట్టంథానువిశ్వ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు, మేయర్ శ్రీ మీర్ అక్బర్‌అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. ఆనంతరామన్, తదితరులు హైదరాబాద్‌లో సూడాన్ అధ్యక్షునికి స్వాగతం పలికారు.

సూడాన్ అధ్యక్షుడు నేడు సాలార్‌జంగ్ మ్యూజియం, పబ్లిక్ గార్డెన్, నెహ్రూ జూలాజికల్‌పార్కు సందర్శిస్తారు. ఆయన నేడు ఉదయం బెంగుళూరు వెడతారు.

బీహార్ క్షామ సహాయ నిధి

ఆంధ్ర నుంచి ఇంతవరకు రు. 22 వేలు వసూలు

హైదరాబాద్, మే 2: గత వారంలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఏర్పాటైన బీహార్ క్షామపీడితుల సహాయ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) ఇంతవరకు 22 వేల రూపాయలు నగదు సేకరించింది.

బీహార్‌లోని బీద ప్రజలకు పంపిణీ చేసేందుకు వస్త్రాలను విరాళంగా ఇవ్వవలసిందిగా ఈ సంఘం రాష్ట్రప్రజలకు ఒక విజ్ఞప్తి చేసింది. వీలయిన అధికంగా విరాళం ఇవ్వాలని కూడా కోరింది.

నగరంలోను, వివిధ జిల్లాలలోను బీహార్ క్షామ బాధితుల సహాయనిధికి విరాళాల వసూలు ఉద్యమానికి సంబంధించినవిషయాలపై చర్చించేందుకు ఈసంఘం మే 5 వ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నది. జంటనగరాలనుంచి పది లక్షల రూపాయలు బీహార్ క్షామబాధితులకు విరాళంగా వసూలు చేయాలన్నది లక్ష్యంగా శ్రీ జయప్రకాశ్ నారాయణ నిర్ణయించారు. రాష్ట్రసంఘానికి హైదరాబాద్ వైజ్ఞానవాది బరకత్‌లతీఫ్ పోషకులు. శ్రీ జయప్రకాశ్‌నారాయణ అధ్యక్షులు నవాబ్ మొహిదీనవాజ్‌జంగ్, శ్రీ వి. బి. రాజు, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ పన్నాలాల్ పిట్టీ, పి. రాజకృష్ణభూతల్ ఉపాధ్యక్షులు శ్రీ తర్రోషిలాన్జికపాటియా కార్యదర్శి.

ప్రభుత్వ ప్రయివేటు సంస్థల ఉద్యోగులు ఫ్యాక్టరీల కార్మికులు, రైతులు బీహార్ క్షామబాధితుల సహాయనిధికి ఒకరోజు జీతం విరాళం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేయాలని తలపెట్టినట్లు సంఘ కార్యదర్శి తెలిపారు. విరాళాల సేకరణకు ఇంటింటికీ తిరిగే కార్యక్రమం కూడా పరిశీలనలో వున్నట్లు చెప్పారు.

—:o:—

విజయవాడలో ఉష్ణోగ్రత !

విజయవాడ, మే 2 — విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 111 డిగ్రీలు ఉన్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నూఢిల్లీలో శుక్రవారంనాడు రాష్ట్ర విద్యామంత్రుల మహాసభను ప్రారంభించారు

"అనుసంధాన భాషగా హిందీ లేదా ఇంగ్లీషు"

ద్విభాషా సూత్రానికి చాగ్లా సమర్థన: 'మాతృభాషలో విద్యాబోధ తొందరతగదు

నూఢిల్లీ, మే 2 :

అనుసంధాన భాష అది 'హిందీ' యైనా సరే, లేదా ఇంగ్లీషైనా సరే ఏదో ఒకటి వుండితీరాలని కేంద్ర విద్యామంత్రి శ్రీయం సి చాగ్లా గట్టిగా నమ్ముతున్నారు

మాజీ విద్యామంత్రి అయిన శ్రీ యం. సి. చాగ్లాను విద్య విధానంపై తమ అభిప్రాయాలు చెప్పమని కోరగా ఆయన మూడు భాషల విధానం కేవలం రాజకీయమైనదే గాని విద్యాభివృద్ధి దృక్పథంతో చేసినది కాదు అన్నారు.

అనుసంధానభాషఒకటి వుండి తీరాలి. ఈ ప్రాముఖ్యతను విస్మరించటం దేశభద్రతకు ముప్పు కాగలదు అని విదేశాంగమంత్రి హెచ్చరించారు.

హిందీ లేదా ఇంగ్లీషు ఏదైనా దేశానికి అనుసంధానభాషగా వుండగల అర్హత గలదేనని ఆయన భావిస్తున్నారు.

త్రిభాషా సూత్రంకన్న ద్విభాషా విధానం మేలైనది అని మాజీ విద్యామంత్రి అన్నారు.

వైజ్ఞానిక దృక్పథంతో చూచినట్లయితే రెండుభాషలు రావాలనడం సబబు. రాజకీయ దృష్ట్యా ఆలోచించి మూడు భాషల పద్ధతిని రూపొందించారు అని ఆయన అన్నారు.

అయన అంటూ అన్నారు: ఏది ఏమైనా చివరికి ఒకనాడు విద్య అన్నది మాతృభాష ద్వారానే గరుపబడుతుంది కాని మరీ తొందరగా అట్టి విధానానికి పూనుకోడంలో ప్రమాదాలు పొంచిఉన్నాయి."

అయిదు సంవత్సరాలలో సగానికి పైగా ప్రజలు మాట్లాడే భాషగా చేయాలన్న పథకంపై వ్యాఖ్యానిస్తూ యీ సమయం పరిపక్వం. ఈ స్వల్పవ్యవధిలో పాఠ్యగ్రంథాలు తయారుకావడం కష్టం రాజకీయాలకు విద్యార్థిని బలి పశువును చేయరాదు" అని కూడా విద్యామంత్రి హెచ్చరించారు.

—:o:—

రాజధానిలో రేషనింగు కోత

15 శాతం తగ్గించినట్లు మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 2—పట్టణప్రాంతాలలో రేషనింగు అమలులో వున్న జంట నగరంలో ధాన్యం రేషనులో 15 శాతం కోత విధించటం జరిగిందనీ రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రకటించారు. కొరత రాష్ట్రాల వినియోగంకోసం, కేంద్రం భారతు ఎగుమతి చేయటానికి బఫ్పరుగున్న 60 లక్షల టన్నులను ఎగుమతి చేయటానికి ఈ విధంగా రేషను తగ్గించవలసి వచ్చిందని చెప్పారు. పౌర సరఫరాల మంత్రి శ్రీ వి. బి. రాజు విలేకరులకు చెప్పుచేశారు. కేంద్రానికి ఎగుమతి చేయవలసిన దానిలో సుమారు 2 లక్షల లక్షల టన్నులు అప్పుడే ఎగుమతి చేయటం జరిగింది అయిన చేశామన్నారు.

తెనాలి లాడ్జిలో యువకుని మృతి

తెనాలి, మే 2 : తెనాలిలోని నిర్మల లాడ్జిలో ఏప్రిల్ 28వ తేదీన గది తీసుకున్న ఎం. రామారావు అనే 27 సంవత్సరాల యువకుడు గదిలో 30వ తేదీన చనిపోయిఉన్నట్లు కనుగొన్నారు. అతడు 29వ తేదీన లాడ్జి ఆవరణలో కనిపించాడు. అతని శవాన్ని కనుగొనేటప్పటికి గది తలుపులు లోపలి నేయబడి ఉన్నాయి.

అతడు ఉన్న గదిలో మూడు టాక్ 20 ఖాళీ సీసాలు, ఒక గ్లాసు కనిపించాయి.

వైద్య పరీక్షలో అతడి శరీరంపైన గాని, లోపలగాని ఏ విధమైన గాయాలు కనపడలేదు. 'విరా'ను పరీక్షకై హైదరాబాద్‌కు పంపుతున్నారు.

తెనాలి 1వ టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వి. సుబ్బయ్య దర్యాప్తు జరుపుతున్నారు. మృతుని స్వగ్రామం నెల్లూరైనవి తెలియుటంలేదు.

రాష్ట్రపతి ఎన్నిక: మధ్యప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల ఏకాభిప్రాయం

ఇండోర్, మే 2 : రాష్ట్రపతిని ఎన్నుకునే విషయంలో మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెసు శాసన సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు లేవని, సమ్మతంగా డాక్టర్ జాకీర్‌హుస్సేన్ అభ్యర్థిత్వాన్ని బలపరచ గలరని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా నిన్న సాయంత్రం చెప్పారు.

హెచ్చు రాలుబడినిచ్చే కొత్తరకం ధాన్యాలు

వచ్చేఏడు రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో పండించడానికి నిర్ణయం: శ్రీ పిం ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 2:

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఏడు 18 లక్షల ఎకరాలలో హెచ్చు రాలుబడి ఇచ్చే కొత్తరకం ధాన్యాలు పండించబడగలవని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ అన్నా సాహెబ్ పిండే నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు

శ్రీ పిండే ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని సచివాలయంలో కలుసుకున్నారు. తర్వాత వ్యవసాయ, అహార, కమీషనర్, నీటిపారుదల, ప్రణాళిక, పరిశ్రమల శాఖామంత్రులు, ఇతర అధికారులతోను హెచ్చు రాలుబడి ఇచ్చే పంటలు పండించే కార్యక్రమాన్ని గురించి సమాలోచనలు జేశారు.

క్రిందటేడాది దాదాపు పది లక్షల ఎకరాలలో ఈ హెచ్చు రాలుబడినిచ్చే కొత్త రకం ధాన్యాలు పండించగా ఖరీఫ్‌లో 50 శాతం రాబిలో 80నుంచి 90 శాతం వరకు పంట లభ్యమయిందని అందువల్ల వచ్చేఏడాది 18 లక్షల ఎకరాల్లో ఈ రకమైన పంటలు పండించడానికి కార్యక్రమం రూపొందించబడిందని మంత్రి చెప్పారు. సాధారణ ధాన్యాలకన్నా ఈ రకం ధాన్యాలు 40 నుంచి 60 శాతం వరకు హెచ్చు రాలుబడి ఇస్తగలవన్నారు.

అబ్బా జొన్న పంట ఆంధ్రప్రదేశ్‌లో బాగా పండింది. కనుక పెద్ద కొంత హెచ్చు విస్తీర్ణమైన భూమిలో పంట పండించబడగలదని మంత్రి అన్నారు.

వచ్చేఏడు ఎరువులు ఆంధ్రప్రదేశ్‌కు క్రిందటేడాది లక్షన్నర టన్నులు కేటాయించగా లక్షా 40 వేల టన్నులు సరఫరా అందినవి. ఈ ఏడాది లక్షా 82 వేల టన్నుల వరకు ఇవి సరఫరా కాగలవని హెచ్చురాలుబడిగల ధాన్యాలు పండించడానికి పునాదులు వేయబడగల పంటలకు మాత్రమే సాధ్యమైన ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వం ఉద్దేశించినదని ఆయన అన్నారు.

చెరకుపంటకు పరిశోధనలో టన్నుకు పరిమితి అమోనియం సల్ఫేట్ కేటాయించబడింది అన్నారు.

వర్షాభావంవల్ల బాధపడుతున్న బీహార్‌కు మేనెలాఖరులోగా ఆంధ్రప్రదేశ్ 25 వేల టన్నులవరకు పరిమితి నాలను ఇవ్వడానికి అంగీకరించినందువల్ల తమకు సంతోషం కలిగిందన్నారు. జొన్నల్లో మెట్టికోరకం పంట పండించి ఫలితాలు ఇవ్వబడిన చెప్పారు.

గోధుమ కూడా ఎన్—227 ఎకరానికి 80 నుంచి 90 పౌండ్లవరకు పండించబడి, భూములుగా గోధుమ అయితే పదిపౌండ్ల మాత్రమే పండుతుందని, ఈ పంట ఉత్తర ప్రదేశ్‌లో కూడా బాగానే పండించబడుతున్నారు.

ఈ రకంపంట ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లో విస్తారమైన భూములలో పండించబడుతున్నారు.

—:o:—

కోసిగిన్ సతీమణి మరణం

రాష్ట్రపతి, ప్రధాని సంతాప సందేశాలు

న్యూఢిల్లీ, మే 2: శ్రీమతి కోసిగిన్ పంపిన సంతాప సందేశాన్ని తెలుపుతూ భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రష్యా ప్రధానికి సందేశాలు పంపారు.

కోసిగిన్ సతీమణి శ్రీమతి క్లాడియా కొంతకాలం దీర్ఘవ్యాధితో బాధపడిన అనంతరం నిన్న మరణించారని అధికారవర్గాలవారు తెలుపుతున్నారు.

తీవ్రమైన న్యూమోనియా వ్యాధివల్ల శుక్రవారం క్రెమ్లిన్ ఆసుపత్రిలో మరణించారని నమ్ముతున్నారు. ఇంకా అధికార ప్రకటన వెలువడలేదు.

ఈ నెలగడవ తేదీన జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికకోసం ప్రత్యేకంగా తయారుచేసిన బ్యాలెట్ పెట్టె

రాష్ట్ర సమాచార శాఖ పునర్వ్యవస్థీకరణ

మంత్రివర్గం నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 2 :

ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలు ప్రజల అవసరాలను తీర్చడానికి అనువుగా ఉండేవిధంగా చేయడానికి, ప్రజలకు సన్నిహితంగా కండడానికి సమాచారపౌరసంబంధాల శాఖను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం నేడు మోదించింది.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

అధికార ప్రతినిధి ఒకరు మంత్రివర్గ నిర్ణయాలను పత్రికా విలేఖరులకు తెలియచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖను పునర్వ్యవస్థీకరించే సమస్యను మంత్రివర్గం విపులంగా పరిశీలించిందని చెప్పారు.

సమాచార శాఖను మరింత సమర్థవంతంగాను ప్రయోజనకరంగాను రూపొందించడానికి ఈ పునర్వ్యవస్థీకరణచేపట్టడం జరిగింది.

విద్యా సామాజిక జీవనం పట్ల ప్రజలలో ఆసక్తిని ప్రోది చేయడానికి కూడా ఇది తోడ్పడుతుంది. ప్రభుత్వ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచేస్తుంది. సమగ్రమైన సమాచార పౌర సంబంధాల శాఖ ప్రభుత్వోద్యోగులు పౌరులు మధ్య సమన్వయ ప్రసక్తి లేని శాస్త్రీయ దృష్టిని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం వివిధ శాఖలలోని ప్రచార విభాగాలను ఈ పునర్వ్యవస్థీకరణతోనుసరించి సమాచార శాఖ అదీనంలోకి తేవడం జరుగుతుంది. ఈ పునర్వ్యవస్థీకరణవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి పొలాకు ఆదనంగా లక్ష రూపాయలు వ్యయం అవుతుంది.

ప్రభుత్వ ఆర్థిక సంస్థ జారీ చేసే బాండులకు కోటి రూపాయల మేరకు హామీ ఉండడానికి కూడా మంత్రివర్గం అంగీకరించింది.

వ్యవసాయదారులకు పరపతి సౌకర్యాలు కలిగించే ప్రయోజనంతో ఏర్పాటయిన ప్రాథమికసహకారసంఘాలలో వాటాధనంగాఅయిందు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని మంత్రివర్గం ధృవ పరచింది.

విద్యార్థులకు ఉపకార వేతనాలు, హాస్టళ్లు సాంఘిక సంక్షేమ సంస్థలక గ్రాంటులు మంజూరు విధానంలో కొంత సౌలభ్యం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో అధిక బాధ్యత జిల్లా కలెక్టర్లకు అప్పగించారు.

జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధికారాలను పటిష్ఠం చేసే సమస్యపై ఎం. టి. రాజా సంఘం సమర్పించిన నివేదికను కూడా మంత్రివర్గం పరిశీలించింది. సిఫారసులలో పరిపాలనా సంబంధమైన విషయాలు రూపొందించడం జరుగుతుంది.

వివిధ శాఖలలో వ్యయకర్తనం గురించి ప్రభుత్వ ప్రతినిధి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ఈ చర్యలవల్ల కలిగే ప్రభావంను పరిశీలిస్తున్నదన్నారు.

—:o:—

బీహారు అసెంబ్లీ ఉప ఎన్నికలు

మొత్తం 3 స్థానాలకు సంయుక్తదళ్ విజయం

పాట్నా, మే 2: బీహారులో నిన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగిన ఉప ఎన్నికలలో అధికారంలో వున్న సంయుక్త విధాయకదళ పోటీ పెట్టిన అభ్యర్థులు గెలిచారు.

రెండు స్థానాలలో జనక్రాంతిదళ అభ్యర్థులు, ఒక స్థానంలో పి. ఎస్. పి. అభ్యర్థి గెలిచారు.

ఈ మూడు అసెంబ్లీ ఉప ఎన్నికలలోను కాంగ్రెసు పార్టీ తనఅభ్యర్థులనునిలబెట్టింది. ముగ్గురు అభ్యర్థులు వోడిపోయారు. ఒక స్థానంలో కాంగ్రెసు అభ్యర్థికి ధరావతు కూడా దక్కలేదు.

కాంగ్రెసును వోడించాలన్న నిర్ణయంతో సంయుక్తదళలోని ఏ ఇతర పార్టీగాని తన అభ్యర్థులనుపోటి పెట్టలేదు.

కిషన్‌గంజ్ ఉప ఎన్నికలో శ్రీమతి సుశీల కపూర్ (పి. ఎస్. పి.) కాంగ్రెసు నుంచి ఆరుగురు ప్రత్యర్థులను వోడించి గెలిచారు. ఆమె భర్త శ్రీ లక్ష్మణ్‌లాల్ కపూర్ లోక్‌సభకు ఎన్నికై ఈ నియోజకవర్గ సభ్యత్వానికి రాజీనామా చేసినందువల్ల ఉప ఎన్నిక జరుపవలసివచ్చింది.

సార్వత్రిక ఎన్నికలలో హజారిబాగ్ లోక్‌సభ స్థానంలో ఎన్నికైన శ్రీ బసంత్ నారాయణసింగ్ (జనక్రాంతిదళ) బీహారుమంత్రివర్గంలో ఎక్సైజుశాఖామంత్రిగా నియమించబడినందున బగోదర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేశారు. ఈ స్థానంలో వున్న ఎమ్. ఎల్. ఎ. రాణి లలితరాజ్యలక్ష్మి తన సభ్యత్వానికి రాజీనామా చేయడంవల్ల ఉపఎన్నిక జరుపవలసివచ్చింది.

నాల్గవ ప్రణాళికకు విదేశీ సహాయం

ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు జార్జివుడ్స్‌తో ప్రధాని ఇందిరాగాంధీ చర్చలు

న్యూఢిల్లీ, మే 2 :

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జార్జివుడ్స్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు ఆర్థికాభివృద్ధి. నాల్గవ ప్రణాళికకు విదేశీ సహాయంపై ఈ చర్చలు జరిగినవి. వేరొక విషయంపై విదేశీసహాయం లభ్యం కావలసిన అవసరత, బకాయిల చెల్లింపు కార్యక్రమం తిరిగి రూపొందించవలసిన అవసరత నేటి చర్చలలో ప్రస్తావనకు వచ్చింది. శ్రీ వుడ్స్ నిన్న మొరార్జీ దేశాయ్ లో జరిపిన చర్చలలో కూడా ఈ అంశాలు ప్రస్తావనకు వచ్చినవి.

ప్రణాళికా సంఘం ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారులు ప్రపంచ బ్యాంకు అధికారులు ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీ వుడ్స్ ప్రధానమంత్రి గృహానికి వెళ్లడానికి ముందు వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్‌తోకూడా చర్చలు జరిపారు. దిగుమతుల విధానం సవరింపు పథకాన్ని గురించి సమావేశంలో చర్చించారు. సహాయక దేశాలు తమ సహాయాన్ని విధాన కార్యక్రమాన్ని సరళం, క్రమబద్ధం చేయాలని శ్రీ దినేష్‌సింగ్ సూచించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర తీరంలో ముడి ఇనుము ఎగుమతికి మరొక కొత్త రేవు

విశాఖపట్నం, మే 2 :

విశాఖపట్నం కాకినాడ రేవులమధ్య యలమంచిలి తాలూకాలో సరిహద్దుగా వుండే ముఖద్వారంపట్ల పక్క పైలట్ రేవును నిర్మించుకుగల అవకాశాలు పరిశీలించుటకు ఆ ప్రాంతమును జపాన్ ఎగుమతికి ప్రతినిధుల బృందం ఇవాళ సందర్శించారు.

ఈ బృందంలో ఇద్దరు జపాన్ ప్రతినిధులు వున్నారు

నిర్మాణానికి 60 లక్షల రూపాయల ఖర్చు అవుతుందనీ, మొదటిదశలో ఏడు సంవత్సరాలలో ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి ఈ పథకం వీలుకలిగిస్తుందనీ పత్రికా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

[illegible]

అమ్మకము

ఒంగోలు పంతపేటలో, 850 చ: గజాల ఇండ్ల స్థలము క్వారీకైను ఎదుకొని, రెండు ప్లాట్లుగా వున్నది. విరిపులకు బాక్సు నెం 1329 C/O ఆంధ్రపత్రిక, మద్రాసు..1

వ్యాపారము

రు.165/—వెలగల ప్రపంచ ఖ్యాత ఒమేగా (3 బ్యాండ్ ఆల్ పరల్డ్) ట్రాన్సిస్టర్ లను విరిగా అమ్మి వెలకు రు. 700 సంపాదించండి. వరతులకు, కాంపిల్ ట్రాన్సిస్టర్ కు వ్రాయండి. Regent Radio Corporation, (AP-Z) 23, Beadonpura, Delhi-5.

ఉద్యోగులు కావలెను

S.S.L.C., H.S.C., మెట్రిక్ లోపు, పైన, తప్పిన 18—35 వయస్సువారు రు.120/— రు.100/— బ్యాటా, కమీషన్ పై ఏజంట్లుగా 8 కేంద్రాల్లో కావాలి. దరఖాస్తుతో తత్రడస్ వ్రాస్తే 15 పైసల కవర్ చేర్చి "వాణిజ్యప్రభ" గుంటూరు—1 కి మే 20 లోగా పంపినవారలు పొందగలి. ఏర్పాటుచేసేవారికి చార్జీ రిస్తబడును.

లిట్ క్విజులు

రు. 2,21,500 1 నుండి 15 వరకు పంపబడినవి మొత్తం

Litquiz No. 16
Rs. 21,000
FIRST PRIZE Rs. 11,000 | RUNNERS-UP (UPTO 4 ERRORS) Rs. 4,500 | MINIQUIZ (UPTO 2 ERRORS) Rs. 5,500

ఆఖరు ముగింపు తేది : 18—5—67

కొత్తగా విడుదలైన లిట్ క్విజ్ పిక్కీకి, చానినవారికి ఉచితంగా పంపబడును. Litquiz Private Ltd., Alankar; Balaram St.; Bombay-7. (మీ పేరు, అడ్రసు ఇంగ్లీషులో పెద్ద అక్షరాలలో వ్రాయండి)

గావలెను

జమ్మలమడుగు లండన్ మిషన్ క్లాస్టల్ బాలికోన్నత పాఠశాలయందు పని చేయుటకు ఫస్టు గ్రేడు తెలుగు పండితురాలు మరియు గ్రేడు II తెలుగు పండితురాలును 1967 జూన్ నుండి కావలెను. అర్హత లున్నవారు ప్రిన్సిపాలు, యల్. యం. సి. గర్ల్స్ హైస్కూలు, జమ్మలమడుగు, కడప జిల్లాకు ఒక అప్లికేషను కడప జిల్లా డి. ఇ. వో. గారికి ఒక కాపీయు పంపగోరుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

హాండ్ లూం టెక్నాలజీ డిప్లొమా కోర్సునందు ప్రవేశము

ఆల్ ఇండియా హాండ్ లూమ్ బోర్డు వారిచే నేలర, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్ లూమ్ టెక్నాలజీయందు, నడుపబడుచున్న హాండ్ లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుయొక్క కొత్త టర్మ్ తేది 1 జూలై 1967 నుండి ప్రారంభమగును. ఇది మూడుఏండ్ల కోర్సు ఇందులో ప్రవేశించుటకు కనీస విద్యార్హతలు సెకండరీస్కూలు సర్టిఫికేటు, మెట్రిక్యులేషన్, హైస్కూలు లేక దానికిసమానమైన పరీక్షలో ఫిజిక్సు, కెమిస్ట్రీ, లెఖ్ఖలు, ఇంగ్లీషు, సబ్జక్టులుగా గలిగి ఉత్తీర్ణులై యుండవలెను.

ఈ కోర్సులో ప్రవేశించుటకు ఆంధ్రప్రదేశ్ నుండి పన్నెండు(12) మంది అభ్యర్థులను ఎన్నుకొనెదరు. ఎన్నుకొనబడిన అభ్యర్థులకు కోర్సు పూర్తి యగు వరకు నెల ఒకటికి రు. 60/—వంతున స్టయిపండ్ యివ్వబడును. ట్యూషను ఫీజు లేదు.

ఎన్నుకొను సమయమున ఇతర విషయములకు యివ్వబడు ప్రాధాన్యముతోపాటు, నేత వృత్తి పారంపర్యంగా గల కుటుంబముల అభ్యర్థులవైపు ప్రత్యేకత చూపబడును. నేత కుటుంబాలకు చెందని యితర కులములవారు కూడా దరఖాస్తు చేయవచ్చును. వీరిని పెంటెడ్ పద్ధతిన ఎన్నుకొనెదరు.

ప్రవేశము చేయగోరు అభ్యర్థులు, తమ దరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ హాండ్ లూమ్స్ అండ్ టెక్స్టయిల్స్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—1 వారికి, 10.5.1967 తేదీన లేక అంతకు ముందుగా చేరునట్లు పంపుకొనవలెను.

దరఖాస్తులను నిర్ణీతపారమునందు పంపవలెను. ఈ పారములను హైదరాబాద్ హాండ్ లూమ్ వీవర్స్ సెంట్రల్ కో ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్, నారాయణగూడ, హైదరాబాద్—29 లేక ది ఆంధ్రా హాండ్ లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, గాంధీనగర్, విజయవాడ—3 వార్లనుండి స్వంత అడ్రసు 28 పైసలు పోస్టేజి గల కవరు పంపి, పొందవచ్చును.

డైరెక్టర్ ఆఫ్ హాండ్ లూమ్స్ & టెక్స్టయిల్స్

రాష్ట్రపతి. ఉప రాష్ట్రపతి ఎన్నికలు

అంధులకు, వికలాంగులకు ఓటు చేయడానికి సౌకర్యం

న్యూఢిల్లీ, మే 1 : అంధత్వంవల్లగాని లేక అంగ వైకల్యంవల్లగాని రాష్ట్రపతి ఉప రాష్ట్రపతి పదవులకు జరిగే ఎన్నికలలో ఎవరైన తమంతతాము వోటు చేయలేకపోతే ప్రిసైడింగ్ అధికారులు వారి వోటును నమోదుచేయడానికి అనుమతించడం జరిగింది. పై రెండు పదవుల ఎన్నికకు సంబంధించిన చట్టాన్ని సవరించడంద్వారా కొత్త ఏర్పాటు జరిగింది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ పార్లమెంటు భవనములో మాత్రమే జరుగుతుంది. రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ రాష్ట్ర రాజధానులలోకూడా జరుగుతుంది. మే ఆరున పోలింగ్ జరుగుతుంది. ఒకటి రెండు రోజులలోగా రాష్ట్ర రాజధానులకు వోటర్ల జాబితాను ఎన్నికల సంఘం పంపగలదని భావిస్తున్నారు. రాష్ట్ర రాజధానులలో వోటు చేయడానికి అనుమతి తీసుకున్నవారి పేర్లను కూడా ఆ జాబితాలో సూచించడం జరుగుతుంది.

మే 9వ తేదీన ఉదయం 10 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుంది. తాలీగా అన్ని రాష్ట్రాలనుంచి బ్యాలెట్ పెట్టెలను విమానాల ద్వారా పార్లమెంటు భవనానికి చేర్చడానికి ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఉపరాష్ట్రపతి ఎన్నిక వోట్ల లెక్కింపు మే 6వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు ప్రారంభమవుతుంది. రాష్ట్రపతి పదవికి పోటీలో 17 మంది అభ్యర్థులకు తెలియచేయడం జరిగింది.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ జాతీయ నాయకుడు అన్న వాదాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథపాడియా విరిచారు.

బలాబలాలు

పార్టీలవారి బలాన్ని అనుసరించి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు 458 419 వోట్లు, శ్రీ కె. సుబ్బారావుకు 251 492 వోట్లు లభించగల పని తెలుస్తున్నది. 240 మంది ఇండిపెండెంట్లు ఇంకా ఇదమిత్థంగా తమ వైఖరిని నిర్ణయించుకోలేదు. వీరు కీలకపాత్ర నిర్వహించనున్నారు.

—:o:—

స్వేత్లానా ఆశ్రయం కోరిన సంగతి

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు తెలియరావైనం

మిన్నియపోలిస్(మిన్నెసోటా), ఏప్రిల్ 30: అమెరికాలో ఆశ్రయం కావాలని స్టాలిన్ కుమార్తె శ్రీమతి స్వెత్లానా భారతలో అమెరికా రాయబారి చెస్టర్ బవుల్స్‌ని కోరినట్లు వైట్ హౌస్‌కు తెలియదని మిన్నెయాపోలిస్ ట్రిబ్యూన్ అనే పత్రికలో ఒక వ్యాసం ద్వారా వెల్లడైంది.

శ్రీ చెస్టర్ బవుల్స్ అమెరికా విదేశాంగశాఖకు మాత్రం తాను శ్రీమతి స్వెత్లానాకు ఒక పర్యటకురాలి విసా మాత్రం యిచ్చి అమెరికాక పంపుతున్నానని తెలియ చేశారట.

ఈ అభిప్రాయాన్ని విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ యితరులు బలపరిచి శ్రీమతి స్వెత్లానా ఢిల్లీ నుంచి బయలుదేరినతర్వాతగాని యీ వార్తను శ్రీ జాన్సన్‌కు తెలియనివ్వలేదు.

భాషోన్మాదం దేశానికి మహోపద్రవకరం

కాంగ్రెస్ అధ్యక్షుని హెచ్చరిక

మద్రాసు, మే 1 :

భాషోన్మాదం దేశానికి మహోపద్రవకారిగా రూపొందనున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు పేర్కొన్నారు.

కేవలం ఒక్క మద్రాసులోనేకాక దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన భాషా విషయకమైన ఆందోళనలు భారత్‌ను నాశనం చేస్తున్నాయని పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా ప్రసంగిస్తూ చెప్పారు. సరిగా ఆలోచిస్తే భాషోన్మాదం దేశానికి మహోపద్రవ కారిగా పరిణమించగలదని ఆయన చెప్పారు.

ఎన్నికలలో కాంగ్రెసు పరాజయ కారణాలపై చర్చ జరుపడానికి శ్రీ కామరాజ్ పత్రికా విలేకరులు ఇష్టాగోష్ఠి సమావేశము ఏర్పాటు చేశారు.

కాంగ్రెసు పట్ల ప్రజలకు కొంత అసంతృప్తి ఉన్నట్లు తాను భావిస్తున్నానని శ్రీ కామరాజ్ అన్నారు. కాంగ్రెసు పార్టీ బలహీనపడ డానికి దానికి కారణంగా పేర్కొన్నారు, అసంతృప్తికి గల కారణాలను తెలుసుకొని వాటిని చక్కదిద్దితే కాంగ్రెసు తప్పక తిరిగి బలం చేకూర్చుకోగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్త పరచారు. ప్రతి పక్షాలు సమిష్టిగా పనిచేసి కాంగ్రెసుకంటే మెజారిటిసంపాదించాయి. 1962లో కూడా ఇలా కలసి మెలసి వ్యవహరిస్తే కాంగ్రెసుకు అన్ని స్థానాలు లభించివుండేవి కావు. ఈ సంవత్సరం ఎన్నికలలోకూడా కాంగ్రెసుకు 41 శాతం వోట్లు లభించాయి. అది దాదాపు తన సంఖ్యా బలాన్ని నిలబెట్టుకొంది.

కాంగ్రెసు విధానాలను పటిష్టంగా అమలు పరచడంలో జాప్యం జరగడం వల్ల అసంతృప్తికి దారి తీసింది. పార్టీ తన సోషలిస్టు విధానాలు అమలు పరుస్తుందన్న భయంతో కొందరు స్వప్రయోజన పరులు కాంగ్రెసుకు వ్యతిరేకంగా పని చేశారు.

ఎన్నికలలో తమపార్టీ పరాజయం పొందడానికి ఈరెంటిని కారణాలుగా ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రాథమిక సిద్ధాంతాలు నవ్యమైనవని వాటిని ప్రజలు అంగీకరించారని శ్రీ కామరాజ్ చెప్పారు. ప్రజల మనస్సులో అనుమానాలు ఏర్పడితే ఈ విధానాలను సరిగా అమలుపర్చకపోవడమేఅందుకుకారణమన్నారు.

మద్రాసు రాష్ట్రంలో బియ్యం ధర తగ్గింపు

పడి ధర రూపాయి : ముఖ్యమంత్రి ప్రకటన

కోయంబత్తూరు, మే 1 : మద్రాసు రాష్ట్రంలో మే 15 నుంచి పడి బియ్యాన్ని అన్ని రేషన్ దుకాణాలలోను రూపాయిచొప్పున విక్రయించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడు ప్రకటించారు.

చిదంబరంలో పార్కులో మే దినోత్సవ సభలో శ్రీ అన్నాదురై ప్రసంగిస్తూ మంత్రులు మంత్రులు మే 16 నుంచి జీతం తీసుకోవడం ప్రారంభిస్తారని చెప్పారు. పడిబియ్యం ధరను రూపాయికి తగ్గించేవరకు మంత్రులు జీతం తీసుకోరని ఇదివరలో ప్రకటించి ఉన్నారు.

—:o:—

ఎల్. కె. ఝా పునరాగమనం

న్యూఢిల్లీ, మే 1: అణ్వస్త్ర ప్రయోగం భారత సమస్యలు మొదలైన వాటిని గురించి మాస్కో, వాషింగ్టన్, లండన్, పారిస్‌లలో చర్చలు జరిపిన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా నేడిక్కడకు తిరిగి వచ్చారు.

అధికారుల సమావేశానికి అయూబ్ ఖాన్ వెముఖ్యం

కాశ్మీర్ సమస్యను చర్చించాలని పట్టుదల

న్యూఢిల్లీ, మే 1 :

భారత, పాకిస్తాన్‌కల మధ్య అధికారుల స్థాయిలో దర్శలు జరపాలన్న భారత్ ప్రతిపాదనను పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడు త్రోసిపుచ్చారు.

"ఈ సమావేశంలో కేవలం రెండు దేశాల ప్రతినిధులు కలుసుకుంటారు. ఒకరి వాదాన్ని మరొకరు వింటారు. విడిపోతారు. దీనివలన ఎలాంటి ప్రయోజనంలేదు. సమావేశం ఫలితంగా ఉభయదేశాలు మధ్య క్షీణించిన సంబంధాలు మరింతగా దెబ్బతింటాయి" అని రేడియో ప్రసంగంలో ఆయన పేర్కొన్నారు. కాశ్మీరు విషయం నేరుగా ప్రస్తావిస్తూ కాశ్మీరుపై అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండాలని భారత్ భావిస్తున్నట్లు యితేను ఆ ఒడంబడికల ప్రాతిపదికగా చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లయితే ఉభయదేశాలమధ్యగల అన్ని సమస్యలపై పాక్ సిద్ధంగా ఉన్నదన్నారు. తను నెలపరి రేడియో ప్రసంగంలో పై విధంగా అన్నారు.

భారత్, పాకిస్తాన్‌లు తమ సైనికవ్యయాన్ని తగ్గించుకోవాలని భారత్ చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ నిరాకరించడాన్ని సమర్థించుకుంటూ భారత్ తన 'సైనిక బలాన్ని పటిష్టం చేసుకుంటూ అణ్వస్త్రాలను గురించి కూడా మాట్లాడుతున్నదని అయూబ్‌ఖాన్ ఆరోపించారు.

తన పొరుగు దేశాల వారిని లొంగదీసి, పలుకుబడిని విస్తరించ జేసుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నదని, ఇందుకు కాశ్మీర్ సమస్య తార్కాణమని భారత్ ఈ విధానాన్ని మార్చుకోనంత వరకు ఉపఖండంలో శాంతి ఏర్పడదని జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రపతి సమస్య అని, రెండు దేశాల సంబంధాలు సక్రమంగా లేక పోవడానికి ఇదే ప్రధాన కారణమని ఆయన చెప్పారు.

అన్ని సమస్యలపైనా పాకిస్తాన్‌తోచర్చించడానికి సిద్ధంగా ఉన్నామని భారత నాయకులు ప్రతిరోజు ప్రకటనలు చేస్తుంటారని కాని ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని పెడమార్గాన పట్టించడమే వీరి ఉద్దేశమని ఆయన అన్నారు.

భారత్ కోరేదేమిటంటే రెండు దేశాల ప్రతినిధులు కలుసుకోవడం, ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలిసి జీనుకునని ఎవరి త్రోవన వారు వెళ్లిపోవడమేనని అయూబ్ అన్నారు.

భారత్, పాకిస్తాన్‌లకు ఆయుధాల సరఫరా నిలిపివేసినట్లు అమెరికా ఇటవల చేసిన ప్రకటనను ప్రస్తావించి ఈ ప్రకటన వల్ల పాక్ ప్రజలు ఆందోళన చెంద నవసరంలేదని రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేయ గలదని చెప్పారు.

—:o:—

హైదరాబాద్, మే 1: 1965—66 సంవత్సరానికి "తెలుగుభాష సంస్కృతిపై ఉర్దూ, పర్షియన్ భాషల ప్రభావం" అన్న అంశంపై సాహిత్య అకాడమీ ప్రకటించిన బహుమతి 2000 రూపాయలూ నిజాం కాలేజికి చెందిన డా. కె. గోపాలకృష్ణరావు రచించిన పుస్తకానికి యివ్వబడినట్లు అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రకటించారు.

బందరు పంచాయితీ సమితి అధ్యక్షులుగా శ్రీ ఇ. వీరరాఘవరావు ఎన్నిక

("స్వకీయ విలేఖరి")

బందరు, మే 1: బందరు పంచాయితీ సమితి అధ్యక్షుడుగా, సమితి ఉపాధ్యక్షులుగా ఉన్న ఈవని వీరరాఘవరావు నేడు ఎన్నికైనారు. శ్రీ వీరరాఘవరావుకు 25 వోట్లు లభించగా వీరితో పాటే పోటీ చేసిన శ్రీ కలిదెండి వెంకట సుబ్బారావుకు 21 వోట్లు లభించాయి. ఇంతకు ముందు అధ్యక్షులుగా ఉన్న శ్రీ బి. నిరంజనరావు కాకినాడకు ఎన్నికైనందున ఈ ఖాళీ ఏర్పడింది. అధ్యక్ష పదవికి పోటీ చేసిన శ్రీ వెంకట సుబ్బారావు శ్రీ నిరంజనరావు మనిషి.

సమితి కార్యాలయంలో నేటి సాయంత్రం రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీ కె. సత్యరాజు ఆధ్వర్యత నహించి కార్యక్రమాన్ని నిర్వహించారు.

విజో విద్రోహుల నాయకుని నిర్బంధం

భద్రతా దళాల చర్య

షిల్లాంగ్, మే1: "విజోరం ప్రభుత్వంలో అంతరంగిక శాఖ మంత్రి" అని చెప్పుకొంటున్న విజో విద్రోహుల నాయకుడు సైంఘాన్‌ను భద్రతా దళం వారు నిన్న అయిజాల్‌కు 23 మైళ్ళ దూరంలో అరెస్టు చేశారు.

మావ్-సే-టుంగ్

పెకింగ్ సభలో చైనా పజల సంబర్భన

పెకింగ్, మే 1: మేదినోత్సవ సందర్భంగా చైనా కమ్యూనిస్టు నాయకుడు మావ్—సే టుంగ్ నేడు ప్రజానీకానికి దర్శనం ఇచ్చారు. లివులో నిలుచుండి ఆయన ప్రజానీకానికి దర్శనం ఇచ్చిన సందర్భంలో రక్షణమంత్రి జిన్ పియావో ఆయన ప్రక్కన కూర్చున్నారు

భారత్‌కు ఋణదాతల బృందం చేసిన వాగ్దానాలు

—వుడ్స్, మొరార్జీల సమీక్ష

న్యూఢిల్లీ, మే 1 : 1967—68 సంవత్సరానికి భారత ఋణదాతల బృందం చేసిన వాగ్దానాలను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జార్జి ఉడ్స్, ఉపప్రధాని శ్రీ శ్రీ మొరార్జీదేశాయ్‌లు నేడిక్కడ సమీక్షించారు.

(శ్రీ ఉడ్స్) శ్రీ దేశాయ్‌లు సలహాదారులు లేకుండా 45 నిముషాలసేపు చర్చలు జరిపారు.

ఈ చర్చలు చాలా "ఆసక్తిదాయకంగా" ఉన్నాయని రేపుకూడా కొనసాగుతాయని (శ్రీ ఉడ్స్) ఆ తర్వాత విలేఖరులతో చెప్పారు.

శ్రీ దేశాయ్‌తో సంభాషణలు ముగిసిన అనంతరం ఆర్థికశాఖ ప్రపంచబ్యాంకు సీనియర్ అధికారులు మరొక గంటసేపు చర్చలు జరిపారు.

—:o:—

చైనాలో రెండు అమెరికా విమానాల కూల్చివేత

హాంగ్‌కాంగ్, మే 1 : చైనా నైమానిక దళం నేడు నైఋతి చైనాలోని క్వాంగ్‌సీ రాష్ట్రంలో రెండు అమెరికన్ పాంటమ్ విమానాలను కూల్చివేసినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది.

ఏప్రిల్ 24 నుంచి క్వాంగ్‌సీ రాష్ట్రంలో కూల్చివేయబడిన అమెరికా విమానాల సంఖ్య దీనితో అయిదుకు పెరిగిందని రేడియో వివరించింది.

—:o:—

కేరళలో సరఫరాల ప్రజాసంఘాలు

రేషనింగ్, లెవీల సక్రమ అమలు కై ఏర్పాటు

త్రివేంద్రం, మే 1 : రేషనింగు, లెవీ ద్వారా ధాన్యసేకరణ పథకాలు సక్రమంగా నడుపుటకు అమలు జరిగేలా చూసేందుకు, కేరళలో సంఘాలుతో, మునిసిపల్ తాలూకా స్థాయిలలో ప్రజా సంఘాలు నెలకొల్పబడుతున్నాయి.

ఈ సంఘాలు 'జిల్లా సరఫరాల ప్రజా సంఘాలు' గా పిలువబడతాయని, నిన్న ఇక్కడ వెలువడిన అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఈ సంఘాలలో స్థానిక సభ్యులకు చెందిన కొందరు ప్రత్యేక సభ్యులు, రాష్ట్ర శాసన సభలో ప్రాతినిధ్యం వున్న అన్ని రాజకీయ పక్షాలకు చెందిన ఒక్కొక్క స్థానిక ప్రతినిధి, స్థానిక అధికారులు సభ్యులుగా వుంటారు.

రేషనింగు, లెవీ పథకాల నిర్వహణ పెరుగుదలకు ప్రతిపాదనలు చేయటం, రేషన్ కార్డులు, పర్మిట్లు పరిశీలించటంలో అధికారులకు సహాయపడటం, లెవీద్వారా ధాన్య సేకరణకు అన్నిరకాల సహాయం చేయటం, ఈ సంఘాల కార్యక్రమాలుగా వుంటాయి.

ఈ సంఘాల సభ్యులకు ప్రయాణభత్యం గాని, దినసరి భత్యంగాని వుండదు. సంఘం వారానికి కనీసం ఒకసారి కలుసుకొంటుంది.

'నవభారత గురుకుల' రజతోత్సవం

పూర్వవిద్యార్థులచేరు 1 లక్షతో నిధిఏర్పాటు

రాజమండ్రి, మే 1: రాజమండ్రిలోని ప్రముఖ విద్యాసంస్థ "నవభారత గురుకుల" సెకండరీ ఎడిటి విద్యాలయ రజతోత్సవములు ఇటీవల శ్రీ రామకృష్ణ మిషన్ కార్యదర్శి — స్వామీ రంగనాథానందజీ మహారాజ అధ్యక్షతను చాల ఘనంగా నిర్వహించబడ్డాయి. పురప్రముఖులూ, జిల్లా పెద్దలూ పూర్వ విద్యార్థిబృందమూ, కొన్ని వేలమంది స్త్రీ పురుషులూ యిందు పాల్గొన్నారు.

సంస్థ పాలకమండలి అధ్యక్షులు శ్రీ మాదిరెడ్డి వెంకటలక్ష్మీనరసింహరావు సంస్థ స్థాపకులూ కులపతి అయిన శ్రీ లక్ష్మీరు బల్లయ్య పూర్వ విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ నెక్కంటి రామన్నతాత లోక సభ్యులు డాక్టర్ టి. ఎస్. రాజు బహిరంగ రంగస్థలి దాత శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొట్టా నరసింహారావు ప్రభృతులు వేదికనలంకరించారు మాజీ విద్యామంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావు మాజీలైన ప్రముఖులలో నొకరు.

సినీ నేపథ్య గాయకుడు శ్రీ ఎం. ఎస్. రామారావు ప్రార్థన బృందగానము నిర్వహించారు.

శ్రీ తన్నీరు బుల్లయ్య శుభాకాంక్ష సందేశాలు చదివారు.

1940 లో రు 10 లు చే బదులుతో ముగ్గురు విద్యార్థులూ, ముగ్గురు ఉపాధ్యాయులతో ఆద్దె యింట్లో ప్రారంభింపబడ్డ యీ సంస్థ 1949 లో స్వామీ రంగనాథానందజీ వారిచే ప్రస్తుత స్వదేశ భవనాలకు శంఖుస్థాపన జరిగించిన విషయమూ 1952 లో ప్రభుత్వ గుర్తింపు పొందిన సంగతీ 1954లో సూతన భవనములకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేసినదీ కేంద్రప్రభుత్వ ఆదరణ సహాయములతో ఆడిటోరియం—హాస్టలు భవనం—విద్యాలయభవనం— లైబ్రరీ కొలను—యివ్వబడు బహిరంగస్థలి నిర్మాణముల సాధించిన వైనమూ విద్యా ప్రమాణ స్థాయిలో యీ సంస్థ ఎట్లున్నత స్థాయి పరిగణ పొందిన దున్నదో, విద్యాలయ ప్రధానోపాధ్యాయులు రాష్ట్రపతి బహుమానం పొందినదీ, తమ నివేదికలో శ్రీ బుల్లయ్య చదివి వినిపించారు.

తొలి విద్యార్థులు ముగ్గురునూ—తొలి ఉపాధ్యాయు త్రిమూర్తులునూ—చిరకాలంగా ఉపాధ్యాయులుగా వున్న వారిద్దరినీ, నూతన వస్త్రములనిచ్చి యీ సందర్భములో సత్కరించారు.

పూర్వవిద్యార్థి బృందమువారు యీ రజతోత్సవతుల సందర్భములో విద్యాలయ శాశ్వత నిధిగా తమ అభ్యర్థులయిన శ్రీ నెక్కంటి రామన్న తాతద్వారా రు. 1, 00,000 లకు చెక్కును, తమ కానుకగా సమర్పించారు.

యీ నిధిపై వచ్చే సొలుసరి ఆదాయమును భవనాల నిర్మాణాల సౌకర్యతకు వాడుకోవాలనీ, నిధి శాశ్వతనిధిగా ఉండాలనీ దాతలు అభిప్రాయం వెల్లడించారని శ్రీ బుల్లయ్య ప్రకటించారు.

దివంగతుడైన పాలకమండలి సభ్యుడు శ్రీ కాకి ప్రభాకరరావు స్మారకంగా ఉపాధ్యాయ సూయనిధి నొకదానిని రు. 2000 లతో ప్రారంభిస్తున్నాయనీ శ్రీ బుల్లయ్య ప్రకటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శ్రీ బుల్లయ్య విద్యార్థిగానున్నప్పుడు చేదాంత అధ్యాపకులుగా ఉండిన డాక్టర్ శ్రీ రేశ్వర సేన్ పేర రు. 1000 లు ఒక విద్యార్థి ఏకాపేతన విధి నెట్టాటు చేశామని ప్రకటించారు.

తమ ధర్మపత్ని స్వర్గీయ రామశేషరం స్మారకచిహ్నంగా వారి తండ్రిగారి విరాళము రు 1116 లు ఒక విద్యార్థికి ఉపకార వేతన నిధిగా ఏర్పాటు చేశామని ప్రకటించారు.

డాక్టర్ రంగయ్యచౌదరి ఏటా ఒక విద్యార్థి చదువు ఖర్చు తాము విరాళగాం యిస్తామని ప్రకటించారు.

శ్రీ గుండవుపేడి చక్రవర్తి తమ తండ్రి స్వర్గీయ అబ్బులచౌదరి స్మారకంగా ఏటా రు 250 లు విద్యార్థి ఉపకార వేతనమిస్తామని ప్రకటించారు.

శ్రీ కొండపల్లి వీర వెంకయ్య అండ్ సన్స్ తరపున శ్రీ కొండపల్లి భాస్కరరావు రు 600 —లు విలువగల పుస్తకాలను విద్యాలయమునకు బహూకరించారు.

యీ సంస్థ బహుమతులకు రాజమండ్రి అయిన్సక్లబ్బువారు రు 216 లు నిధి బహూకరించారు.

ముందుగా స్వామీ రంగనాథానందజీ 'కోగంటి విశ్వేశ్వరరావు కళాసందిర్' నామకరణమిచ్చబడ్డ బహిరంగ రంగస్థలి, వేదికకు ప్రారంభోత్సవం జరిపారు. ఆ వేదిక నిర్మాణానికి శ్రీ విశ్వేశ్వరరావు రు 5000 విరాళమిచ్చారు.

ప్రధాన అతిథి స్వామీ రంగనాథానందజీని సభానందులకు డాక్టర్ డి. ఎస్. రాజు పరిచయం చేశారు.

స్వామి రంగనాథానందజీ ఆంగ్ల ప్రసంగమునకు శ్రీ పిలకా దీక్షితులు తెలుగునకనువదించారు.

స్వామిజీ తమ ప్రసంగంలో యీ విద్యాలయ భవనాలకు తాము శంఖుస్థాపన చేసినాటికీ, యీ నాటికీ ఎంతో నవ్యతో ముఖ అభివృద్ధి కనిపించడం తమకెంతో ఆనందదాయకంగా ఉన్నదన్నారు. ఇట్టి పురోభివృద్ధికి ప్రధానంగా శ్రీ బుల్లయ్య దీక్ష అదర్శ సేవ మొదటివని రెండవది దేశాభివృద్ధికి పురోగమనానికి ఉపాంగంగా ఉండే విద్యా సంస్థలపట్ల ప్రజాదరణ అనినొక్కుచూరు. సుశిక్షణతోపాటు స్థాయిలో విద్యాబోధన నివ్వలిగే సంస్థలు దేశానికి చాల అవసరమనీ, అట్టి సంస్థల నిర్వహణకూ నిర్మాణానికీ ఎంతసేపూ ప్రభుత్వంపై ఆధారపడకూడదనీ, ప్రజలు స్వయంగా నిర్మించి నిర్వహించుకోవడానికి కృషి చేయాలనీ ఉద్బోధించారు. మనకు స్వతంత్రంవచ్చిందిలాగా యతు విద్యపట్ల అశ్రద్ధ, అనాదరణ పెరిగిందని తమ వివారం వెలిబుచ్చారు. దీని ఫలితం అన్ని రంగాలలో అశాంతి పెరిగిందన్నారు, సంకుచిత మనస్తత్వంతో ఎవరి బాగూ, ఎవరి అర్హతా వారు చూచుకుంటూ సమాజంపట్ల, విద్యార్థులపట్ల తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తించడం యీ అశాంతికి కారణమన్నారు. మన ప్రస్తుత రాజకీయ సాంఘిక దుస్థితికి కారణం 'మతం' అనే మానవత్వ విషయాన్ని మనం సరిగా అర్థం చేసుకోలేక పోవడమే ప్రధానంగా కారణమన్నారు. స్వార్థం పెరిగి, ఆధ్యాత్మిక చింతన తగ్గి, వ్యక్తులు తాము కోరుకున్న పద్ధతిలో తాము పెరగడమే యీరోజు, ప్రక్కనున్న మిగతా మానవులేమైనా తమకే మియూ పెట్టనట్లు వర్తించడమే యీ దుస్పరితానికి దారి తీసిందన్నారు.

నవభారత గురుకులంలో విద్యార్థులూ—ఉపాధ్యాయులూ పరస్పర విశ్వాసంతో పురోగమిస్తూ, చరిత్రాత్మక రాజమండ్రి నగరానికొక మచి పూసరికి ప్రకాశిస్తున్నందుకు తమ సంతసం వెలిబుచ్చారు.

తర్వాత విద్యాలయ విద్యార్థులు సాంస్కృతిక, వైజ్ఞానిక ప్రదర్శనలు చాల రసవత్తరంగా ప్రశంసనీయంగా ప్రదర్శించారు.

గురుకుల పాలకమండలి అతిథులకు విందు చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొట్టా నరసింహారావు వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

—:o:—

కరోల్ బాగ్ ఆంధ్ర పాఠశాల

నూతన పాలక వర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : కరోల్ బాగ్‌లోని ఆంధ్ర మాధ్యమిక పాఠశాల సర్వసభ్య సమావేశం యీమధ్య శ్రీ ఎ. ఎల్. ఎన్. మూర్తి అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరానికి ఈ క్రింది పాలకవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షులు : శ్రీ ఎ. ఎల్. ఎన్. మూర్తి, ఉపాధ్యక్షులు : డాక్టరు వి. వి. చైనులు. కార్యదర్శి : శ్రీ గోవాడ సత్యారావు, సహాయ కార్యదర్శి : శ్రీ కె. పుటుసోత్తమాచారి, కోశాధికారి: శ్రీ డి. రామారావు. సభ్యులు : డాక్టరు ఆర్ రామయ్య, శ్రీయుతులు డి. ఎ. ఎన్. మూర్తి, కె. ఎస్. రామచంద్రమూర్తి, జి. సత్యనారాయణసన్న, లంక చలపతిరావు, శ్రీమతి బొమ్మకంటి శివకామసుందరి, శ్రీమతి ఆయేషా అబ్దుల్ భాదర్ (ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి), శ్రీమతి లీలాచక్రం, శ్రీమతి పి. నాగరత్నం.

—:o:—

కామరాజు నరసింహారావు మృతి

కాకినాడ, ఏప్రిల్ 28 : శ్రీ కామరాజు నరసింహారావు ఆంధ్రా ఆర్ స్వర్గస్థులైనారు. వీరివయస్సు 62.

ఆ

భారత్‌తో చర్చలపట్ల పాకిస్తాన్ వైఖరి

దోహదకరంగా లేదని చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, మే 2 :

భారత్‌తో చర్చలు జరిపే విషయంలో పాకిస్తాన్ అంతగా ఆసక్తి ప్రదర్శించిందడం లేదని విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ వివరించారు.

అయూబ్‌ఖాన్ ఇటీవల చేసిన రేడియో ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ చాగ్లా పైవిధంగా అన్నారు. "జమ్మూ, కాశ్మీర్ వివాదం పరిష్కారానికి భారత్ కనీస సూచనలు అంగీకరించినట్లయితే, చర్చల ద్వారా ఏ విషయంపైనైనా పరిష్కారానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదని అయూబ్‌ఖాన్ తమ ప్రసంగంలో చెప్పారు.

శ్రీ చాగ్లా నేడు యు. ఎస్. ఐ. పి. ఐ. ఏజెన్సీతో మాట్లాడుతూ పాకిస్తాన్ వైఖరిలో ఏ దోరణో వుంటే, అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

తాను చాలా చేసుకొని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టాకు రాసిన లేఖలో స్పష్టం చేశానని, ఇప్పుడిక ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు మీడియాకివని, ఆయుధాలపై వ్యయం తగ్గించేందుకు పాకిస్తాన్ ఏ విధంగా వ్యతిరేకిస్తున్నదో ఇప్పుడు ఎవరైనా తెలుసుకోగలరన్నారు.

తాను చాలా తీసుకొన్నప్పుడు, పాకిస్తాన్ ఇందుకు అనువుగా వ్యవహరిస్తుందని, తాను కూడా పాకిస్తాన్‌పై ఒత్తిడి తెస్తున్నానని కొన్ని మిత్ర దేశాలు తనకు చెప్పినవని, అయితే ఇప్పుడు భారత్‌తో చర్చలకు అనే కార్య స్థాయిలో కాని, మంత్రివర్గ స్థాయిలో కాని పాకిస్తాన్ ఆసక్తి చూపడంలేదన్న నిర్ణయానికి తాను వచ్చానని శ్రీ చాగ్లా అన్నారు. కొన్నినిర్దిష్టమైన సమస్యల పరిష్కారానికై పాకిస్తాన్‌తో చర్చలు జరిపేందుకు భారత్ ఇంకా ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

కాశీ కృష్ణాచార్య పాండితీ ప్రకర్ష

కాకినాడ పౌరసభలో స్మృత్యంజలి

కాకినాడ, మే 1 : సంస్కృతమును భారతీయు అధికార భాషగా చేయాలనేది దివంగతులైన శ్రీ కాశీ కృష్ణాచార్య జీవిత లక్ష్యం కోర్కెలని, అదితమవుతుంది కోర్కెలని కీర్తిశేషులు స్వయంగా వ్రాసిన లేఖలో సుస్పష్టం చేశారని సంస్కృతమును అధికార భాష చేయటానికి గట్టి కృషి చేయాలని పి దిక్కడ పురుషోత్తంలో శ్రీ కాశీ కృష్ణాచార్య స్మృతి సంతాప సభకటిచటకు ఏర్పాటయిన పురజనుల బహిరంగ సభలో శ్రీ జటా సిల్లయల పురుషోత్తం పేర్కొన్నారు. భారతీయ సంస్కృతికి ఆలవాలమైన సంస్కృతం బాగా తెలిసిన వ్యక్తులనే విదేశాలలో మన రాయబారులుగా నియమించాలని భారతీయ సంస్కృతిని జీర్ణించుకొనటంవలనే స్వామి వివేకానంద అమెరికాలో భారతీయ ప్రతిష్ఠను సువ్యాప్తం చేసి మాతృ దేశానికి మనమైన సేవ చేశారని శ్రీ పురుషోత్తం అన్నారు.

సభకు శాసన మండలి సభ్యుడు శ్రీ పైడి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

కవ్వినరు శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ మాట్లాడుతూ, సంస్కృతాన్ని వ్యాప్తం చేయాలని ఉస్తాద కవులు ఇచ్చే సలహాలను పాటించకుండా పున్నప్పుడు ఆస్థానకవులను ఎందుకు నియామకంచేస్తున్నారో తమకు అర్థంకావటం లేదని అన్నారు.

సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయటమే, శ్రీ కాశీ కృష్ణాచార్య దివ్య స్మృతికి అత్యుత్తమమైన చిహ్నం కాగలదు అన్నారు.

ఆస్థానకవి పదవికి నియామకం కూడా ప్రచారం ఆధారంగా జరుగుతోంది అంటే చాల శోచనీయమని, సంస్కృతంలో మంచి పండితులైన శ్రీ కాశీ కృష్ణాచార్యగారికి ఆస్థానకవిగా అగుటకు ఎట్టి ప్రచారం అవసరం కాలేదని పార్లమెంటు సభ్యులు శ్రీ మొగిలికంటి తిరుమలరావు జోడుల్లు అర్పించారు. స్వర్గీయ ఆస్థానకవిపై ప్రశంసా పద్యాలను శ్రీ జ్ఞానానంద కవి చదివి వినిపించారు.

శ్రీ వేమూరంటి పాపయ్యశాస్త్రి, శ్రీ బందారు తమ్మయ్య తమకు శ్రీ కృష్ణాచార్యతోగల పరిచయానుభవములను వివరించారు. (స్వ.వి.)

సమాజాభివృద్ధిలో వివిధ వర్గాల బాధ్యత

కేంద్రసహాయమంత్రి వివరణ

మద్రాసు, మే 1—సమాజాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు, అధికారులకు సమాన బాధ్యతకలదని కేంద్ర సమాజాభివృద్ధి సహాయ మంత్రి శ్రీమతి పూర్ణేందుగీపాలి దీక్షితు అన్నారు.

దక్షిణ మండల సమాజాభివృద్ధి బోర్డుల అధ్యక్షుల సమావేశానికి కేంద్ర సహాయ మంత్రి నేడు ప్రారంభోత్సవం చేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలలో నియమించబడిన సంఘాలలో అధికారులు అనధికారులు సమాన బాధ్యత వహించినప్పుడే ఈ కార్యక్రమాలు జయప్రదం కాగలవని తమ అభిప్రాయంగా ఆమె పేర్కొన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమంలో గౌరవకార్యకర్తకు, జీతం తీసుకొంటున్న కార్యకర్తకు తేడాలాలగించాలని గూడా మంత్రి పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయ విద్యార్థుల దేశ పర్యటనకు ఏర్పాట్లు

ప్రదేశ్ యువజన కాంగ్రెస్ సంకల్పం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : విద్యార్థులు వేసవి సెలవులలో కాలాన్ని వృథాపుచ్చకుండా, వారిలో విజ్ఞానాన్ని క్రమశిక్షణాయుత పద్ధతిన నిర్మాణాత్మక దృక్పథాన్ని పెంపొందించేందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఈ ఏడాదినుంచి ప్రతి సంవత్సరం రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయ విద్యార్థులతో భారత పర్యటనను ఏర్పాటు చేయాలని సంకల్పించింది.

ఈ పర్యటనలో విద్యార్థులు దేశంలో వున్న విశ్వవిద్యాలయాలను, ప్రముఖ విద్యా కేంద్రాలను, పరిశోధనా సంస్థలను, పారిశ్రామిక చారిత్రాత్మక, యాత్రా ప్రాముఖ్యం కలిగిన ప్రాంతాలను సందర్శిస్తారు.

ముప్పైరోజులపాటు జరిగే ఈ పర్యటనకు విద్యార్థుల బృందం ఈ సంవత్సరంజూన్ మొదటి వారంలో ఇక్కడినుంచి బయలుదేరి వాల్తేర్, కలకత్తా, డార్జిలింగ్, బనారస్, ఆగ్రా, ఢిల్లీ, చండీగఢ్, అమృతసర్ వీటూన్ కోట, డల్హౌసీ, సిమ్లా, శ్రీనగర్, ఫాల్గామ్, గుల్మార్గ్, తంగ్‌మార్గ్, అగ్రా సంగీర్‌దాస్, బొంబాయి, పూనా దర్శిస్తుంది. పర్యటనలో ప్రయాణ భోజన ఖర్చుల కింద ప్రతి విద్యార్థి 160 రూపాయలు భరించవలసి వుంది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గం ఇందు నిమిత్తం అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, పర్యటనలో పాల్గొనదలచిన విద్యార్థులు ఈ నెల 15 వ తేదీలోగా అడ్వాన్సుగా 50 రూపాయలతో దరఖాస్తులు గాంధీ భవనంలో వున్న యువజన కాంగ్రెస్ కార్యాలయానికి పంపాలని యువజన కాంగ్రెస్ వాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి తెలిపారు.

పర్యటన ముగిసిన పిమ్మట విద్యార్థులలో కలుసుకున్నవారిని తిరిగి వారి స్వస్థలాలలో కూడిన వ్యాపకపరచటం కొరకు సభ్యులు కూడా సభ్యులు, ఉత్తమ పరిపాలకులు, అధికారులు ఇవ్వాలని ఒక్కసారి మీటింగు కూడా పున్నదని యువజన కాంగ్రెస్ నాయకులు ఒకరు చెప్పారు.

పాకిస్తాన్‌లో ఐక్యసంఘటన

5 ప్రతిపక్షాలతో కూటు

ఢాకా, మే 2: పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు, ఆయన అధికారపార్టీ అయిన ముస్లిం లీగుకు వ్యతిరేకంగా ఆయుధ ప్రతిపక్షాలతో ఐక్యసంఘటన ఏర్పాటు చేయబడింది.

ఐక్యసంఘటన ఎనిమిది అంశాలతో కార్యక్రమాన్ని ప్రకటించింది.

ప్రతిపక్షాల ఐక్యసంఘటనలో అవామీలీగ్ మాస్లింలీగ్, నిజామి—ఇ— ఇస్లామ్ పార్టీ, జమాయత్ ఇస్లామి, నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌లు ఉన్నవి.

మద్రాసు మంత్రివర్గం త్వరలో విస్తరణ

కోయంబత్తూరు, మే 2: మద్రాసు మంత్రివర్గాన్ని విస్తరించబోవుచున్నట్లు ముఖ్య మంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదొరై నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

మొదటిసారిగా మద్రాసుమంత్రివర్గంలో ఉపమంత్రులను నియమించడం జరుగుతుందని తెలిపారు.

మంత్రివర్గాన్ని ఎప్పుడు విస్తరిస్తారు అని ప్రశ్నించగా అగస్టుయుద్యం వచ్చినప్పుడు అని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రితోసహా డి. ఎం. కె. మంత్రివర్గంలో తొమ్మిది మంది సభ్యులు వున్నారు. మాజీ కాంగ్రెసుమంత్రివర్గంలో ఏడుగురు సభ్యులు మాత్రమేవున్నారు.

తమ రాష్ట్రంలో ఈ నెల 15 వ తేదీ నుంచిదిగుమతి పన్ను రూపాయి దాటినవి నిషేధించబడునని, సడలింపు భరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని విలేకరులు తమతో చెప్పినట్లు, అదనపు ఖర్చును భరించడంలో కేంద్రం సహాయపడగలదని ఆశిస్తున్నానని శ్రీ అన్నాదొరై చెప్పారు.

మే 14 నుంచి అన్ని లేషన్ తయారీలు మధ్యరకం నియ్యం పదే రూపాయి చొప్పున విక్రయిస్తాయని తెలిపారు.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, పెట్రోలియం వ్యవహారాల సహాయమంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి ఏప్రిల్ 29 న మద్రాసు ఆంధ్ర వాణిజ్యమండలిలో ప్రసంగించారు

దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు వీలు

కొత్తదిగుమతివిధానంపై దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 1 :

దేశ ఆర్థిక వ్యవస్థను సురుగు పర్చడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ కొత్త దిగుమతి విధానం ఒక ఉదాహరణ అని వాణిజ్య శాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

శ్రీ దినేష్‌సింగ్ ఆకాశవాణిలో ప్రసంగిస్తూ పారిశ్రామికోత్పత్తిలో 75 శాతం మేరకు ఉత్పత్తి జరుపుతున్న ప్రాధాన్యగల పరిశ్రమలకు తమ ఉత్పత్తిని గరిష్ఠం చేసేందుకు అవసరమైనంత మేరకు సరుకులను దిగుమతి చేసుకొనడానికి ఈ కొత్త విధానం వీలుకల్పించగలదని అన్నారు.

తమ పరిశ్రమల పూర్తి స్థోమతును వినియోగించుకోవడంలేదు, ఉత్పత్తులను వినియోగదారులకు సరసమైన ధరలకు సప్లయి చేయడంలేదు విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి మిగులు సరుకును ఉత్పత్తిచేయడం లేదు ఈ ముఖ్య పరిశ్రమల నిర్వాహకులపై గురుతరమైన బాధ్యత ఉన్నదని ఆయన చెప్పారు.

అయితే ఎగుమతులను అభివృద్ధిపరచడంలో ఎలాంటి నెరుగుదల కన్పించకపోయినట్లయితే ఈ సౌకర్యాలను పరిశ్రమల పూర్తిగా దేశీయ మార్కెట్‌లకోసం నివియోగించుకొన్నట్లయితే తగిన సమయం వచ్చినప్పుడు ఈ విధానాన్ని పునః పరిశీలించడానికి ప్రభుత్వము వెనుదాడబోదని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థలు ఖనిజాలు లోహాల వాణిజ్య సంస్థలు అన్నివిధాల ప్రోత్సహించవలసిన ప్రభుత్వ లక్ష్యమని విదేశీ వాణిజ్యం ఇతోధికంగా ఈ సంస్థలద్వారా జరిగేటట్లు చూడడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన చెప్పారు. విదేశాలనుంచి అనేకమైన సరుకులను తగు ధరలకు సేకరించి వాటిని విస్తృత ధరలకు దేశంలో పంపిణీచేసే ఘనత ఈ సంస్థలకు దక్కినదన్నారు.

ఆధ్యాత్మ పర్యాటకానికి పెండిన పెద్ద, చిన్న పరిశ్రమల అవసరాలపట్ల కొత్త దిగుమతి విధానంలో ప్రత్యేక శ్రద్ధను చూపడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ వర్గంలోని భారీ, అధునాతన పరిశ్రమలకు వార్షికకోటా అంటూ ఉండదని, వాటి అవసరాలకు సరిపడినంతగా లైసెన్సులను మంజూరు చేస్తామని ఆయన చెప్పారు.

కొత్త దిగుమతి విధానాన్ని రూపొందించేప్పుడు ఎగుమతి—దిగుమతి సలహాసంఘం సభ్యులు చేసిన సూచనలను, సలహాలు చేసిన సూచనలను పరిగణనలోనికి తీసుకొనడం జరిగింది.

పరిశ్రమల అవసరాలను పరిరక్షణయంగా తప్పడానికి అనుసరించబడిన లైసెన్సింగ్ ప్రతిపాదికను గురించి "రెడ్ బుక్"లో మొదటిసారిగా వివరించారు.

అమెరికా మోయుంత్రేంద అమెరికాలోని ప్రత్యేక సాధారణ లైసెన్సు క్రింద ఈ క్రింద విభాగాలను దిగుమతి చేసుకోవచ్చును: గనులు క్వారీ యంత్రాల విభాగాలు నిర్మాణ సంస్థలకు అవసరమైన యంత్రాలు వ్యవసాయానికి ఉద్దేశించిన రిపిజిరేటర్లు, మినహా ఎయిర్—కండిషనింగ్ యంత్రాల విడిభాగాలు భూమి త్రవ్వకం, నిర్మాణ యంత్రాల విడిభాగాలు, వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లు, ట్రాక్టర్ల చేత లాగబడే పనిముట్లు, విడిభాగాలు, యంత్ర పనిముట్లు, విద్యుచ్ఛక్తితో నడిచే రోడ్డు రోలర్లు, వాటి విడిభాగాలు, మోటార్లు, విడిభాగాలు, జనరేటర్, తేయాకుపరిశ్రమల యంత్రాల విడిభాగాలుజవుళి యంత్రాల విడిభాగాలు ఆవుషధాలు, అయుర్వేదం, యునానీ అవుషధాల ముడిపదార్థాలు మొ.

ప్రాధాన్యంగల పరిశ్రమలు తమ ఇష్టం వచ్చినప్పుడు లైసెన్సుకోసం దరఖాస్తుపెట్టుకొనానికి ఒక్కటే షరతు ఉందని, అది పాత లైసెన్సును వినియోగించవలసిన వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ లాల్ విదేశరులతో చెప్పారు.

ముఖ్య పరిశ్రమలు 90 శాతం మేరకు ఎగుమతిఆధారంగాలను కుదుర్చుకొన్నట్లయితే లేదా 60 శాతం సరుకును రవాణాచేసినట్లయితే కొత్త లైసెన్సుకు దరఖాస్తు రావచ్చునని ఆయన అన్నారు. అభ్యమయ్యే విదేశీ మారకద్రవ్యం వనరులనుబట్టి, ప్రాధాన్యం లేని పరిశ్రమల అవసరాలనుకూడా తీర్చడం జరుగుతుందన్నారు.

దరఖాస్తు రుసుం రేట్లు సవరణ

దిగుమతి లైసెన్సుల దరఖాస్తుల రుసుం రేట్లను సవరిస్తూ ఎగుమతులు, దిగుమతుల చిప్ కంట్రోలర్ శ్రీ హార కుత్తర్వులిచ్చారు.

దరఖాస్తులో పేర్కొన్న సరుకు విలువ రు. 50 వేలకు మించనట్లయితే దరఖాస్తు దారుడు 50 రూపాయల రుసుమును చెల్లించాలి. 50 వేలకు మించినట్లయితే పైన ప్రతి ఒక్క వేయికి ఒక రూపాయని అదనంగా చెల్లించాలి.

రూ 420 కోట్లమేరకు లైసెన్సుల జారీ

50 పెద్ద, చిన్న తరహా పరిశ్రమలకు దిగుమతులకు సంబంధించిన సమీక్షకు ప్రతిపాదించి జారీచేయబడిన లైసెన్సుల విలువ రు. 420 కోట్ల రూపాయలు మేరకు ఉంటుంది.

వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ కె.పి. లాల్ నేడు పత్రికాగోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడించారు ప్రధాన పరిశ్రమలు తీసుకొని పచ్చి వారిని చైనా పంపించేసే సిద్ధాంతాలు ఎరిపేస్తున్నట్లుగా జరార్తాలోని నైతిక వర్గాల వారు చెప్పారు.

1965 అక్టోబరులో జరిగిన కుట్రలో చైనీయుల ప్రమేయం కలదని వచ్చిన వార్తపై ఇండోనేసియా చైనీయులపై తీసుకుంటున్న చర్యలు ప్రారంభించారని లెఫ్టినెంట్ జనరల్ సుహర్తో ఇటీవల ప్రకటించారు. 1966 అక్టోబరు నెలాఖరు నాటికి 300 కోట్ల రూపాయల విలువ గలిగిన 14 వేల లైసెన్సులను మంజూరు చేశారు.

తొమ్మిది ఏళ్ల యుద్ధాన్నులు ఈ నెలాఖరు జనరేషంలో రావడం ప్రారంభించాయి. ఫిబ్రవరి మధ్యకాలంవరకు 150 నుంచి 160 కోట్ల రూపాయల విలువ కల్గిన 500 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులు ఇందులో పొందిన లైసెన్సులక్రింద 60శాతం సరుకును దిగుమతి చేశారు.

అంటే ఇంచుమించు 420 కోట్ల రూపాయల విలువ గలిగిన లైసెన్సులు జారీ అయినట్లు. అయితే వినియోగించబడిన లైసెన్సుల విలువ తెలియరాలేదు.

న్యూఢిల్లీ, మే 1 : బిహార్ రాష్ట్ర, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు ప్రత్యేక ప్రతిపత్తి నియమించబడిన కమిటీ సంఘం సిఫారసుల్ని, మైనారిటీ ప్రభుత్వాల వాదాలను కిరణ్ దాసు నేడిక్కడ సమావేశమైనది. ఈ సమావేశం సాయంత్రం వరకు జరుగుతుంది.

'కాశ్మీర్ నాయకులను విడుదల చేయాలి'

సమితికి పాక్ ప్రతినిధి విజ్ఞప్తి

న్యూయార్క్, మే 2: కాశ్మీర్‌లో దమన నీతి సడలింపుకు ఆరోగ్యదాయక కాశ్మీర్ నాయకులను విడుదల చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరాలని ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ అగాహా సమితికి విజ్ఞప్తి చేశారు.

సమితి ప్రధాన కార్యాలయం వద్ద నిన్న జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, కాశ్మీర్‌లో వాస్తవ పరిస్థితులు లేనట్లే ప్రపంచం తెలుసుకోడానికి సహకారాన్ని నెలకొల్పే స్వేచ్ఛను ఒక్కడ కలుగజేయాలని ఆయన కోరారు.

ఈ చర్యలు ఉద్రిక్తతను సడలించి, సమస్య పరిష్కారానికి తోడ్పడగలవని తాను ఆశిస్తున్నా నన్నారు. కాశ్మీర్‌లో న్యాయ సమ్మతమైన ప్లెబిసైటు జరపాలని ఆయన చెప్పారు.

ఒరిస్సా శాసనసభకు శ్రీ రాధ్ జగత్ ఎన్నిక

కటక్, మే 1 : సమాజ సంపాదకుడు శ్రీ రాధ్ కె. జగత్ అతిథుల్ అసెంబ్లీసంచి రాష్ట్ర శాసన సభకు జరిగిన ఉప ఎన్నికలో సమీప ప్రత్యర్థి అయిన కమ్యూనిస్టు అభ్యర్థిపై 17 వేల వోట్లు మెజారిటితో గెలుపొందారు. శ్రీ రాధ్ ఇండిపెండెంట్‌గా పోటి చేశారు.

బీహార్ విద్యార్థుల ఆందోళన

పరీక్షల తేదీలు పొడిగింపు కోరుతూ

ముజఫర్‌పూర్, మే 2: సుమారు పదిహేను వందల విద్యార్థులు నిన్న బీహార్ విశ్వవిద్యాలయం ఆఫీసులోకి ప్రవేశించి, రిజిస్ట్రార్ ఆఫీసును చుట్టుముట్టి, విశ్వవిద్యాలయం పరీక్షల తేదీలను జూన్‌నుంచి జూలైకి పొడిగించాలని నినాదాలు చేశారు.

ఆ తర్వాత వారు రిజిస్ట్రార్ సహా సుమారు 75 మంది విద్యార్థుల సంతకాలతో రిజిస్ట్రారుకు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

ఇదిలా ఉండగా పదో పదమంది విద్యార్థులు బీహార్ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారాన్ని సుమారు నాలుగుగంటలపాటు మూసేసారు.

ప్రస్తుతం పాట్నాలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునికి ఈ విషయాలు తెలియజేయటం జరిగింది. పరిస్థితివిగురించి ఆయనకు స్వయంగా వివరించటానికి డిప్యూటి రిజిస్ట్రార్ పాట్నా వెళ్లారు.

రాజాజీకి స్వల్ప అస్వస్థత

మద్రాసు మే 1: శ్రీ సి. రాజగోపాలాచారికి కొద్దిపాటి పుండ్లజ్వరం వచ్చింది. బాగా జలుబు చేసింది.

జ్వరం తగ్గినప్పటికి పట్టే మాతనల ఉన్నట్లుగా డాక్టర్లు పేర్కొన్నారు.

ఇండోనేసియాలో చైనీయుల కార్యకలాపాలపై ఆంక్షలు

చాలామందిని పెకింగ్ పంపివేయాలని జకర్తా ప్రభుత్వం నిర్ణయం

సింగపూర్, మే 2 : ఇండోనేసియాలోని చైనీయులు సంబంధిని దేశం నుంచి పంపివేయాలని, లేదా కనీసం వారి వాణిజ్య కార్యక్రమాలను రాష్ట్ర రాజధానులకు మాత్రమే పరిమితం చేసి, అంతగా ప్రాధాన్యం కాని పట్టణాలపై మాత్రమే వారు వాణిజ్యం చేయడానికి అనుమతించాలని ఇండోనేసియాలోని రాజకీయ పక్షాలు, ప్రజలు ఆందోళన జరుపుతున్నారు. ఈ కారణంగా ఇండోనేసియా పౌరసత్వం పొందని 10 లక్షల మంది చైనీయులస్థితి ఇరకాటంలో పడింది.

ఇండోనేసియా పౌరసత్వం పొందని దాదాపు 3 లక్షల మంది చైనీయులను ఇండోనేసియాలోని ప్రధాన పనులకు తీసుకొని పచ్చి వారిని చైనా పంపివేసే సిద్ధాంతాలు ఎరిపేస్తున్నట్లుగా జకర్తాలోని నైతిక వర్గాల వారు చెప్పారు.

1965 అక్టోబరులో జరిగిన కుట్రలో చైనీయుల ప్రమేయం కలదని వచ్చిన వార్తపై ఇండోనేసియా చైనీయులపై తీసుకుంటున్న చర్యలు ప్రారంభించారని లెఫ్టినెంట్ జనరల్ సుహర్తో ఇటీవల ప్రకటించారు. అప్పటి నుంచి చైనీయుల గృహాలు పరిశోధించడం ఆయుధాలు, మందుగుండు సామగ్రి, దుర్వినియోగపర్చే సాహిత్యం దొరికినవని, ఇండోనేసియాలోని చైనీయుల కార్యకలాపాలను ప్రశంసిస్తూ సెకింగ్ ఇటీవల రేడియో ప్రసారాలు చేయడంతో, జకర్తాలో చైనీయుల పట్ల ద్వేషం ఇనుమడించినదని తెలుస్తున్నది.

ఉప ఎన్నికలో బీహారిమంత్రి గెలుపు

పాట్నా, మే 1: బిహార్ విద్యాశాఖ మంత్రి నుంచి బిహార్ శాసన సభకు జరిగిన ఉపఎన్నికలో రాష్ట్ర ఎక్సైజుమంత్రి డాక్టర్ బసంత్‌రాయ్‌సింగ్ (జనక్రాంతిదల్) ఎన్నికైనారు. కాంగ్రెసు అభ్యర్థి దేవేంద్రనాథ సింగ్‌పై 14 వేల వోట్లు మెజారిటి లభించింది.

'చిత్తశాంతి లేనిదే ఆత్మశాంతి లభించదు'

గీతాజ్ఞానయజ్ఞ సభలో స్వామి దయానంద వివరణ

విజయవాడ, మే 2—శాంతియుత పోరాట ద్వారానే శాంతిసామ్యాన్ని సాధించగలం. అందువల్ల పోరాట సమయం వేలు వేరుకాదు. ఒకదాని దొక్క పర్యవసానమే కుంగకటి. అందువల్ల ముందు చిత్తశాంతి సాధించుకుంటేగాని ఆత్మశాంతి సాధించలేము. ఈరోజు సాయంకాలం ఇక్కడ జరుగుతున్న బహిరంగ ఆవరణలో నిర్వహింపబడుతున్న గీతాజ్ఞాన యజ్ఞ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ దయానందస్వామి ప్రకటించారు.

గీతలోని 5 వ అధ్యాయాన్ని ముగించి శ్రీ స్వామి ఈ రోజు 6 వ అధ్యాయం ధ్యాన యోగం లేక 'ఆత్మ సంయోగం' ప్రారంభించారు.

చిత్తశాంతి లభించటానికి మానవుడుకొంత ప్రయత్నం సాధించుకోవాలి. కర్మయోగాన్ని అధిగమించటం ద్వారా కర్మ న్యాసయోగం లభించి ఆత్మ సంతృప్తి చిత్తశాంతి, ఆత్మశాంతి లభించగలవు అని ఆయన వివరించారు.

కర్మయోగం న్యాసయోగం ఈరెండువేరు వేరు రాదని, కర్మఫలాన్నిత్యాగంచేయటంద్వారా మనిషిని పరిపక్వమైన న్యాసయోగం సంప్రాప్తం కాగలదు అన్నారు. మానవుడై పుట్టిన తరువాత మృత్యువాతపడేంతవరకు ప్రతి మనిషి కర్మ చేయక తప్పదని అయితే ఈ కర్మను శ్రేష్ఠంగా నిర్వహించటమే కర్మ న్యాసయోగం అని వివరించారు. స్వామివారు ఇంగ్లీషులో చేసిన ప్రసంగాన్ని శ్రీ డి. వెంకటేశ్వరరావు తెనుగులో వివరించి చెప్తున్నారు. 21 రోజులకు నిర్వహింపబడుతున్న ఈ యజ్ఞం 1 ఏప్రిల్ 18 వ తేదీన ప్రారంభమై మే 8 వ తేదీ వరకు సాగుతుంది.

నైరుతిఆఫ్రికాపై సమితిలో చర్చ: దక్షిణాఫ్రికా బహిష్కారం

మండలిజోక్యానికై జమైకా ప్రతినిధి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 30 :

ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధిసభ నైరుతి ఆఫ్రికా సమస్యపై జరిపే ప్రత్యేక చర్చలో పాల్గొనరాదని దక్షిణాఫ్రికా నిర్ణయించినట్టు నిన్న ఇక్కడి తెలియవచ్చింది.

ప్రస్తుత చర్చలో పాల్గొనమన్న వక్తృత్వాలతో దక్షిణాఫ్రికానాని, దాని నిన్న హిత మిత్రదేశమైన పోర్చుగల్‌కాని సమితి సభలో ప్రసంగించేందుకు అనుమతించవలసినదిగా కోరడం జరగలేదని సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇదిలా ఉండగా నానాజాతి సమితి లోగడ మంజూరుచేసిన అధికారాన్ని అనుసరించి దక్షిణాఫ్రికా పరిపాలిస్తున్న నైరుతి ఆఫ్రికా భూభాగం భవిష్యత్తును గురించి సమితి సర్వ ప్రతినిధి సభ నిన్న చర్చ కొనసాగించింది. ఈ సందర్భంలో ఒక పశ్చిమ రాజ్యప్రతినిధి "పుర్రోగమనంతోకూడినది కాదని" సమైక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ అవాదేల్‌పాలి విమర్శించారు. నైరుతిఆఫ్రికాపై ఏర్పాటైన తాత్కాలిక సంఘానికి కెనడా, ఇటలీ, అమెరికాలు సమర్పించిన ఒక ప్రతిపాదన, సమితి ప్రత్యేక ప్రతినిధిద్వారా పై భూభాగంలో పరిస్థితిని ఇంకా పరిశీలించాలని సూచించినది.

దీనిపై చర్చ సోమవారంనాటికి వాయిదా పడింది.

ఆఫ్రికా—ఆసియా విభజనాన్ని నిన్న మరి ఇద్దరు ప్రతిపాదించడంతో 122 మంది సభ్యులకల ఈ ప్రపంచ సంస్థలో దీనిని బలపరచేవారి సంఖ్య 58కి పెరిగింది. తీర్మానం ఆమోదింపబడడానికి మూడింట రెండు వంతులు వోట్లు అవసరము.

జమైకా ప్రతినిధివర్గం ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ లాయిడ్‌జాన్సన్ మాట్లాడుతూ సమితి భద్రతామండలి ఈ విషయములో ప్రత్యక్షంగానాని, పరోక్షంగానాని జోక్యం చేసుకొనడం అనివార్యం అని అన్నారు.

నైరుతి ఆఫ్రికానుంచి దక్షిణఆఫ్రికా వచ్చునని తెలుస్తున్నది.

పశ్చిమజర్మనీకి స్వంత అణ్వస్త్రాలు

సమకూర్చుకోదని ఛాన్సెలర్ స్పష్టీకరణ

బాన్, ఏప్రిల్ 28: అణ్వాయుధాలు కలిగి వుండే హక్కునాకు కలదని పశ్చిమజర్మనీ చెప్పడం లేదని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ జార్జి కిసింగర్ నిన్న పార్లమెంటు సమావేశంలో పునరుద్ఘాటించారు.

రక్షణ మంత్రి జార్జి కొరండర్ ప్రకటించిన ఒక వ్యాసంపై పార్లమెంటులో ప్రతిపక్షానికి చెందిన క్రిడెమొక్రాట్ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు కిసింగర్ సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

పశ్చిమ జర్మనీ రక్షణ ఏర్పాట్లు కట్టుదిట్టంగా వుండవలెనంటే మన పైనికదళాలు అమెరికా కంట్రోలులోవున్న ఆయుధాలను మాత్రమే కలిగి వుండాలని ఆయన అన్నారు. పశ్చిమ జర్మనీ స్వయంగా అణ్వాయుధాలు సంపాదించుకునే ప్రశ్నలేదన్నారు.

హవ్టన్, ఏప్రిల్ 28: హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ కాసియస్‌క్లే నేడు అమెరికా సైన్యంలో చేరడానికి నిరాకరించాడు. ఆయనకు అయిదు సంవత్సరాలు జైలు శిక్ష పడవచ్చునని, ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ బిరుదు ఆయన కోల్పోవచ్చునని తెలుస్తున్నది..

'ఫలితం విషయంలో అన్ని తలనొప్పి బిళ్లలూ ఒకటే' అని వీరనుకొంటుంటే

వాడి చూడండి!



స్క్వాబ్ తయారీ

అవెదన్®

అద్భుతమగు 'ఎపెప్'తో కూడిన బిళ్లలు!
శీఘ్రమైన, నిరపాయమైన,
నిశ్చయమైన బాధా నివారణకు!



'ఎపెప్'తో కూడిన అవెదన్ నిమిషాలలో పనిచేయును....విశ్రాంతి గంటలకొలది వుంచును.

అవెదన్ ఇయిగ్రాన్®
® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్

గంటల పంచాంగం

శ్రీ ప్లవంగ నామ సం. చైత్ర బ. నవమి : 1967 వ సం. మే 3 బుధవారం బ.ధ. నవమి : ఉ. 6.5, దనిష్ట : ఉ. 6.25 వర్జ్యం : వ 2.24 మొదలు 4.10 వరకు.

1967 సం. మే 4 గురువారం గురు. దశమి : వ. 6.09 శతభిషం : వ. 9.02 వర్జ్యం: సా. 4.14 మొదలు 6.02 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవంగనామ సం. చైత్ర బ. నవమి : బుధ వారం

ప్రాంతీయ భాషలు : అభిమానాలు

—:o:—

భారత దేశంలో ఏ విషయాన్ని గూర్చి ఆలోచించినా రెండు రకాలుగా ఆలోచించవలసిఉంటుంది. ఒకటి ప్రాంతీయ దృష్టితో కూడిన ఆలోచన, రెండవది జాతీయ దృష్టితో కూడి ఉండవలసినది. ఈ రెండు రకాల ఆలోచనలకు సమన్వయాన్ని కుదిర్చి వ్యవహారాన్ని నడిపి నప్పుడే ఈ దేశంలో ఏ విషయమైనా సానుకూలం అవుతుంది; దేశం భద్రంగా ఉంటుంది

ఇప్పుడు దేశంలో ప్రాంతీయ భాషల సమస్య ఉంది. హిందీ ఇంగ్లీషు సమస్య ఉంది. జాతి అంతటి సుస్థితికి ఈ రెండు విధాల భాషలదృష్ట్యా సమస్యాన్ని సాధించకపోయి ఇట్లయితే ముందు ముందు ఏమి జరుగుతుందో ఎవరూ చెప్పలేరు

అయితే ఇప్పుడు ఢిల్లీలో జరిగిన విద్యామంత్రుల చర్చలలో ఒక విషయాన్ని తేల్చారు పాఠశాల స్థాయిలోనూ, విశ్వవిద్యాలయ స్థాయిలోను కూడా విద్యాబోధన ప్రాంతీయ భాషలలో జరగాలన్నారు ఈ పని అంతా 5 సంవత్సరాలలో జరగాలన్నారు అలా చేసి కూడా ఆ సమావేశంలో నిశ్చయించుకున్న మాట వలన తెలుస్తున్నది అధునాతన నాగరికతతో సంపర్కం కలిగిన అనంతరం నుంచి — కనీసం స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం నుంచి అయినా — ప్రాంతీయ భాషలను అభివృద్ధి పరచడానికి జరిగిన సర్వాణాత్మకమైన ప్రయత్నం ఏమి కన్పించదు. ఇప్పుడుకూడా ఆ భాషలు అధునాతనమైన స్థితిని పొందలేదు పూర్వం ఏ స్థితిలో ఉన్నవో ఆ స్థితిలో ఇప్పుడు అవి ఉన్నవనికూడా అనలేము కొన్ని ప్రాంతీయ భాషల యొక్క స్థాయి ఏ కారణంచేతనైతే నేమి పడిపోయింది ఇప్పుడు వీటిని 5 సంవత్సరాలలో ఉద్ధరించగలమా అన్నది ఒక విషయం

ఈ భాషల ఉద్ధరణ విషయంలో జరుగుతున్న ఆలోచనలన్నీ "తర్జుమా" ఆలోచనలే గాని అంతకన్నా ఉనర్జ కలవి ప్రజ్ఞావంతాలైనవి కన్పించడం లేదు. ఇందుకు కారణమేమో ఆలోచన చేయకుండా ప్రాంతీయ భాషల అభివృద్ధిని గురించిచేసే కృషి సఫలం అవుతుందని అనుకోడం సాహసమే అందువల్ల ముందు ఈ భాషలు ఇంతకాలం అభివృద్ధి చెందక పోవడానికి కారణం ఏమిటో కనుక్కుని దాని నివారణకు పూనుకోవడం అవసరం ఏమీ లేకుండా ఇప్పుడు ప్రాంతీయ భాషలకు అభివృద్ధి ఎరపడుతుందని అనుకోడం పొరపాటు అవుతుంది. ఇప్పటికే ఇంగ్లీషు భాషలో అభివృద్ధి ఎరపడి ఉండి పలు భాషలు పుట్టుకొచ్చి ఉన్నవి. రష్యా, జర్మనీ మొదలైన కొన్ని దేశాలమీద ఒకప్పుడు ఫ్రెంచి భాష చాలా ఆధిపత్యాన్ని నెరపి ఉంది కాని ఆ దేశాలు ఇటీవలి కాలంలో తమ భాషలను పుష్కలం చేసుకుని పద్ధతి గోచరిస్తుంది. అందుకు విపరీతంగా జరిగింది మన ఒక్క దేశంలోనే. అంటే ఇతర భాషల సంపర్కంతో మన దేశంలో భాషలు ఎట్లా అభివృద్ధి చెందాలో అట్లా అభివృద్ధి చెంద లేదు ఇప్పుడు 5 సంవత్సరాలలో ఈ భాషలను అభివృద్ధిపరచి వానిని క్రింది స్థాయిలోనే గాక, విశ్వవిద్యాలయ స్థాయిలోకూడా బోధనా భాషలుగా ప్రవేశపెట్టడం జరిగి వచ్చే పనా? అసలు విశ్వవిద్యాలయం స్థాయిలో అట్లా చేయడం ఇప్పుడు మంచిదా?యోచ్యమా? ఇంగ్లీషును "లైబరీ" భాషగా ఉండడం తగునన్న అభిప్రాయం విద్యా కమిషన్ వారి సిఫార్సులలోఉంది "లింక్" భాషగా అధికారభాషగా వారు కూడా హిందీని సంభావనం చేసినందువల్ల ఇంగ్లీషును 'లైబరీ' భాషలలో పేర్కొనడం అప్పుట జరిగింది

ఇప్పుడు కేంద్రవిద్యామంత్రి ఆ దేశాభిప్రాయాన్ని అభివ్యక్తం చేస్తున్నారు దేశంలోహిందీతో ఏ ప్రాంతీయ భాషగాని ఇంకా అధునాతన భాషాప్రతిపత్తిని పొందిన జాతి కన్పించదు అటువంటి పరిస్థితిలో ఈ రకమైన ఆలోచనలు చేసి లాభం ఏమిటి? అటువంటి ఆలోచనలు ప్రతిబంధకాలు అవుతాయేగాని ప్రోద్బలకాలు కాజాలవు.

ప్రాంతీయ భాషలను అభివృద్ధి పరచవలసినదే; అయితే వాటిని ఎట్లా అభివృద్ధి పరచడం అన్నది పెద్ద సమస్య భాషలు కిటుటలలోనూ, అధ్యయన పద్ధతులలోనూ పెరగవు ప్రతి భాష పరిస్థితులకు, కాలాలకు అనుగుణంగా అభివృద్ధి చెందవలసి ఉంటుంది. రష్యా జపాన్ వంటి దేశాల సంగతి మాట్లాడితే అది అట్లా జరిగినట్లే గోచరిస్తున్నది. ఆ పని మన దేశంలో జరుగ లేదు; అందులో జరగవలసిన ప్రయత్నం కూడా జరగడం లేదు ఒక విధంగా మాట్లాడితే భాషలను ఉద్ధరించవలసింది ప్రజలు మేధావి వర్గమూను కాని మన దేశంలో ఆ పనిని కూడా ప్రభుత్వమే చేయవలసిన పని ఏర్పడుతూ ఉంది. ఈ పరిస్థితివలన ఆ భాషలు రాజకీయ సమస్యలుగా పరిణమిస్తున్నాయి రాజకీయ సమస్యలుగా మారిపోతున్నాయి ఇది మనకు చక్కని దురదృష్టాలలో ఒకటి అందువలనే భాషల అభివృద్ధికి అడ్డమైన కృషి జరగడానికి బదులు ఆ భాషలను రాజకీయపు ఉత్తులక్రింద వినియోగించుకుంటూ ఉన్న పరిస్థితి ఏర్పడి పోతూ ఉన్నది. ఆ పరిస్థితిలో భాషల అభివృద్ధి విషయం అదు గునపడి భాషలవల్ల వల్లమాలిన అభిమానాలు ప్రదర్శించడం జరుగుతుంది అందువల్లనే సాహసికమైన నిర్ణయాలు, ఆచరణయోగ్యం కాని ఆలోచనలు జరుగుతున్నాయి ఈ ఆలోచనలలో భాషల అభివృద్ధి పూనుకుంటే ఆ భాషలు ఇతరులకు అభివృద్ధి చెందకుండా అడ్డగించే కారణం అవుతాయి అని ప్రజలు అనుకోడం జరుగుతుంది. ఇటీవలే ఏడు రాష్ట్రాలు ఏర్పడినవి ఇవి ఏ భాషలు మాట్లాడుతున్నాయి అనే ప్రశ్న ఉదయించి ఉంటుంది.

✱ మార్కెట్ ధరలు ✱

హైదరాబాదు మార్కెట్ వెల్లం

హైదరాబాద్, మే 2: కె. ఉదయ ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉమ్మడిగింజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చట్టి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. నువులు	135—150
5. కందులు	112—114
6. ఎర్రకందులు (చిన్నవి)	102—105
7. పెసలు	135—142
8. మినుములు	160—169
9. లంకలు	
10. శనగలు	144—155
11. ఉలవలు	57—61
12. బెల్లము	125—140
13. మిర్చి	325—350
14. చింతపండు	230—305
15. ఉల్లిగడ్డ	14—20
16. గోధుమలు	125—140
17. ఎర్ర గోధుమలు	118—120
18. నుక్క గోధుమలు	120—122
19. కుసుమలు	106—110
20. నువ్వులు	245—250
21. ఇలాతి పలుకు చిన్నది.	165—178
22. ఇలాతిపలుకు పెద్దది	230—265
23. ఆముదాలు	136—138
24. ప్రత్తి గింజలు	81—82
25. మంచినూనె	43—43.25
26. పెద్ద కందిపప్పు	144—146
27. చిన్న కంది పప్పు	132—136
28. మినుప్పప్పు	200—210
29. పెసపప్పు	187—190
30. శనగపప్పు	
31. పిరిశనగపప్పు	158—160
32. లంకపప్పు	
33. దనియాలు	130—210
34. ఇలాతికాయ	

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, మే 2: సముద్రాల రామలింగారావు చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంచిర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 358.00
2. వెండి 10 గ్రాములు రు. 3.70

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 2: విజయవాడ రీజియల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన 1-5-67 నాటి టోకుధరల (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220పౌండ్లకొలమానం)

ధాన్యం

నంబర్లు	క్రొత్తవి 75 కి.	100 కి
విజయవాడ	రు. 37.13	—49.50
కాకినాడ	37.13	—49.50
చిత్తూరు	—	—
అక్కుర్లు :		
విజయవాడ	31.13	—41.50
తాడేపల్లిగూడెం	31.13	—41.50
కాకినాడ	31.13	—41.50
ఆముదాలవలస	—	—
నువ్వుకృష్ణ కాటుకలు		
తాడేపల్లిగూడెం	34.13	—45.50
నన్నాలు :		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు		
నెల్లూరు	37.13	—49.50

మిల్లు బియ్యం

నంబరు	క్రొత్తవి	100 కి.
విజయవాడ		78.02
కాకినాడ		78.02
అక్కుర్లు :		
విజయవాడ	క్రొత్తవి	65.82
తాడేపల్లిగూడెం		65.82
కాకినాడ		65.82
ఆముదాలవలస		—
నన్ను కృష్ణకాటుకలు :		
తాడేపల్లిగూడెం		71.93
నంబరు : చిత్తూరు		—
నన్నాలు : ఆముదాలవలస		—
మొలకొలుకులు : నెల్లూరు		78.02

వేరుశనగ

కాయలు (విజయవాడ)	130.40
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	—
పప్పు విజయవాడ)	200.00
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	—
నూనె (విజయవాడ)	434.00
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	—

అపరాలు

కందులు విజయవాడ	101.00
గుంటూరు	105.00
ఆముదాలవలస	—
మినుములు (విజయవాడ	150.00
గుంటూరు	164.00
ఆముదాలవలస	145.00
పెసలు (విజయవాడ	128.00
గుంటూరు	126.00
ఆముదాలవలస	125.00
విశాఖపట్నం	—
శనగలు (విజయవాడ)	154.00

జొన్నలు

అనంతపురం తెల్ల	58.50
నంద్యాల పచ్చ	—

తునిలో	మొదటిరకం	—
	మూడవరకం	—
పిఠాపురం	మొదటిరకం	135.00
	మూడవరకం	—
చిత్తూరు	మొదటిరకం	120.00
	మూడవరకం	100.00
తాడేపల్లిగూడెం	మొదటిరకం	114.00
	రెండవరకం	105.00
అనకాపల్లి :	మొదటిరకం	—
	రెండవరకం	—

జీడిపప్పు

వేటపాలెం : అమెరికన్‌రకం	—
ఇండియన్	—
బద్దలు	—
ముక్కలు	—

మిర్చి

గుంటూరు జ. 2. ఒకటవరకం	—
జ. 2. 2వ రకం	—
జ. 2 చల్లరకం	—

చింతపండు

పిఠాపురం :	330.00
	280.00
చిత్తూరులో	270.00
మదనపల్లి :	—

నెయ్యి

ఒంగోలులో	—	860.00
	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	850.00	860.00

కొబ్బరికాయలు

(వెయ్యి లెక్కన ధరలు)	కొత్తవి	పాతవి :
విజయవాడ	375.00	—
రాజమండ్రి	—	—
పాలకొల్లు	—	—

పసుపు

దుగ్గిరాలలో	కిమ్ములు	127.00
	కొమ్ములు	—
	దుంపలు	112.25
కడపలో	కొమ్ములు	—
	దుంపలు	—

జనపనార

విజయనగరం మొదటిరకం	—
రెండవరకం	—
మూడవరకం	—
ఆముదాలవలసలో మొదటిరకం	100.66
రెండవరకం	90.00
మూడవరకం	80.00

నెల్లూరు కలెక్టర్ జోన్‌కు ఛాంపియన్ పి.వి.పి. షీల్డ్

జిల్లా రెవెన్యూ స్పోర్ట్సు

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 1: విన్న సాయంత్రము నెల్లూరు జిల్లా రెవెన్యూ స్పోర్ట్సు, దుర్గా మిట్టలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్సులో, నెల్లూరు బిల్లాకలెక్టరు శ్రీ ఎస్. కె. ముకర్జీ ధరరావు ఆధ్వర్యములో అదుపుప్రదముగ జరిగినవి.

నెల్లూరు కలెక్టర్సుజోన్ 69 పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్ షీల్డును నిలబెట్టు కొన్నది. గత సంవత్సరము కూడా ఛాంపియన్ షిప్ షీల్డు వీరిదే. దీనిలో జిల్లాలోని రెవెన్యూ డివిజను ఆఫీసు సిబ్బంది, అన్ని తాలూకా కార్యాలయముల వారు, జిల్లా పరిషత్, మరి యులు, ఆసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఆఫీసు వారు మున్నగు వారు పాల్గొన్నారు. కలెక్టరు సతీమణి శ్రీమతి విజయలక్ష్మి మురళీధరరావుగారు విజేతలకు బహుమతి ప్రదానము చేశారు. చివరకు రమణయ్య పార్టీ వారిచే కథ్రసాము, జిమ్నాస్టిక్స్ జరుపబడినాయి. బాణా సంచాపేడుకలు నేత్ర పర్వముగ జరిగినవి. విచిత్ర వేషధారణలో శ్రీ పి. వి. కృష్ణయ్య గంగెద్దును ఆడించుట అందరిని ముగ్ధులను చేసినది.

క్రీడల వివరములు

టెన్నిసు (సింగిల్స్): వి. వెంకటాచలయ్య నూమారుబోను టి. జానకిరామయ్య (నెల్లూరు జోను.)

టెన్నిసు (డబుల్స్) ఎ. నరసింహారావు, యస్. దశరథరామిరెడ్డి (కావలిజోన్), వి. వెంకటాచలయ్య ఎ. సింహాద్రయులు (గూడూరు జోన్).

టేబిల్ టెన్నిసు (సింగిల్స్)

వి. పద్మనాభదాస్ (కలెక్టర్సు జోన్), ఎ. శ్రీహరి (కలెక్టర్సు జోన్).

టేబిల్ టెన్నిసు (డబుల్స్)

టి. పద్మనాభదాస్ ఎ. వి. ఎస్. ప్రసాద్ (కలెక్టర్సు జోన్), (శ్రీహరి టి. కృపానందరావు (కలెక్టర్సు జోన్).

(బ్యాడ్మింటన్)

కలెక్టర్స్ జోన్, కావలిజోన్.

చెడుగుడు

(1) కలెక్టర్సు జోన్ (2) కందుకూరు జోన్.

టగ్ ఆఫ్ వార్

(1) కందుకూరు జోన్ (2) కలెక్టర్స్ జోన్.

చెస్

(1) టి. పద్మనాభదాస్ (2) శ్రీ శ్రీనివాసులరెడ్డి.

లాంగ్ జంపు

పి. హెచ్. సూర్యనారాయణ, శ్రీ బషీర్.

హై జంపు

వి. వి. రమణారెడ్డి, పి. హెచ్. సూర్యనారాయణ.

క్రికెట్ బాల్ త్రో

వి. వి. రమణారెడ్డి, పి. హెచ్. సూర్యనారాయణ.

హండ్రెడు యార్డ్స్ డేష్

ఎస్. చెన్నయ్య, పి. హెచ్. సూర్యనారాయణ.

ఒన్ మైల్ రేస్

పజల్ రమ్మోన్, అగ్గిరప్పు, ఎ. రమ్మోన్.

ఒన్‌మైలు రిలేరేసు

పజల్ రమ్మోన్ పార్టీ, ఎస్. చెన్నయ్య పార్టీ.

ఒన్ మైలు రేస్ (హాఫ్ టుఆల్)

కృష్ణమూర్తి, ప్రభాకర్ హై. రమణయ్య

స్లో సైకిల్ రేస్

(1) టి. వెంకటేశ్వర్లు (2) ఎం. వెంకటేశ్వర్లు.

సాక్ రేస్

(1) సుబ్రహ్మణ్యం (2) రమ్మోన్.

బ్లైండుమాన్స్ బస్

(1) ఆర్. అగ్గిరప్పు, (2) రమ్మోన్.

పొన్నుపాతెంగు రేసు, (50 సంవత్సరముల పైబడినవారికి.)

(1) పి. ఎస్. శంకరన్, (2) ఆర్. నరసింహులు సెట్టి (రిటైర్డు తహసీల్దారు)

మ్యూజికల్ చేర్పు ఫార్ గర్ల్స్ (జూనియర్స్)

(1) ఎస్. అపిర్జాన్ (2) వి. మాంచాలి దేవి.

మ్యూజికల్ చేర్పు ఫార్ గర్ల్స్:— (సీనియర్స్)

(1) డి. పద్మావతి, (2) డి. మంగమ్మ.

మ్యూజికల్ చేర్పు (బాయ్స్)

(1) బి. వినోదకుమార్, (2) ఇంతియాజ్ అహ్మద్.

జంకానా ఈవెంట్స్

(1) ఎస్. భాగ్యలక్ష్మి (2) ఎం. హుస్సేన్. (2) వి. ప్రమీలాదేవి ఎం. ఎస్. శేషాద్రిరెడ్డి

విచిత్ర వేషధారణ

(1) ఎస్. వి. కృష్ణయ్య, (కలెక్టరాఫీసు), గంగెద్దులవారు, (2) రుస్తుంసింగ్ (కావలి) కోడుదారు, (3) ఆర్. కన్నయ్య (నెల్లూరు) ఫకీరు.

పోలీసు బాండు రేస్

(1) ఆంతోని (2) డవిడ్.

కృష్ణాజిల్లా పరిషత్తు క్రీడోత్సవాలు

విజయవాడ జోన్‌కు ఛాంపియన్ షిప్

బందరు, ఏప్రిల్ 30: కృష్ణాజిల్లా పరిషత్ పంచాయతీరాజ్ సిబ్బంది వార్షిక క్రీడోత్సవాలు ఇటీవల ఇక్కడ జరిగాయి. ఈ సంవత్సరం జనరల్ ఛాంపియన్‌షిప్ విజయవాడజోను గెలుచుకున్నది. శ్రీ యస్. నాగేశ్వరరావు (పి.డబ్ల్యు.టి. నందిగామ), శ్రీ వి. పెండురంగారావు (గుడివాడ)కు జనరల్ ఛాంపియన్‌షిప్ సమంగా పంచుకున్నారు.

తిరువూరు టి.డి.ఓ. శ్రీ యస్. జ్ఞాన సుందరం, జోనల్ ఆఫీసరుహోదాలో విజయవాడజోను క్రీడాకారులకు నాయకత్వం వహించారు.

గేమ్సు: జనరల్ ఛాంపియన్‌షిప్ బిల్లుపరిషత్ బందరు యూనిట్‌కు అభించింది.

నడకకు జిల్లా పోలీసు అధికారి శ్రీ టి. సాన్నయ్య అధ్యక్షతవహించారు. కలెక్టరు సతీమణి శ్రీమతి కాలిరిగ్ జయకర్‌బాబ్స్ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

పరిషత్ చైర్మన్లు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ టి. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ.ని.)

చీరాల ఫుట్‌బాల్ పోటీలు

చీరాల టౌన్ ఫుట్‌బాల్ కమిటీవారు మే నెలలో ఫుట్‌బాల్ పోటీలు జరుపుటకు నిర్ణయించారు. జె. కృష్ణమూర్తి బాబు, ఆరుగుట్లల, ఎ. నాగేశ్వరరావు టిప్ టాప్ టీస్, వి. అంతర్వేది కార్యదర్శి. (ఒ. వి.)

రాష్ట్రవార్తలు

ఖమ్మంజిల్లా పవన్‌దాస్లు సమ్మె

జిల్లాలో పటేలు, పట్వారీలు, సేటులు, దేశముఖులు, దేశపాండేలు తెలంగాణా గ్రామపవన్‌దాస్ సమ్మె నిర్వహణ సంబంధించి నిర్ణయించారు. ఏప్రిల్ 12 నుండి ప్రసంగాలతో సమ్మెను ప్రారంభించి సాగిస్తున్నారు.

సమ్మెవల్ల కంభంమెట్టు (ఖమ్మం), మధిర, కొత్తగూడెం బొగ్గుగనులలో సమ్మె విజయవంతంగా సాగుతున్నది.

కంభంమెట్టు తాలూకాలో పటేలు, పట్వారీలు, దేశముఖులు మొదలగువారు 600 నుండి 20వ తేదీన ఖమ్మం పట్టణంలో తాలూకా సమ్మెకు అధ్యక్షులు శ్రీ కందిరాల వెంకట కిషన్‌రావు అధ్యక్షతను సమావేశమయారు. జిల్లాపవన్‌దాస్ సమ్మె ప్రధాన కార్యక్రమాన్ని శ్రీ రావూరిపాటి సత్యనారాయణరావు సమ్మెను చక్కగా విజయవంతమగునందుకు తాలూకా పవన్‌దారుల సమ్మెమును అభినందించారు.

అనంతరం నినాదాలతో పూరేగింపు జరిగింది. ఇల్లందుల తాలూకాలో నాల్గువందల మంది పటేల్, పట్వారీ, సేటుసింగ్, దేశముఖులు శ్రీ ఎమ్మాటేటి శ్రీనివాసరావు అధ్యక్షతను సమావేశం ఐరిపారు. జిల్లా సమ్మెకు అధ్యక్షులు శ్రీ కంకిపాటి జుమ్మోహనరావు సభ్యులను నుద్దేశించి ప్రసంగించారు.

కత్తిరాడెం తాలూకాలో కూడ సమ్మె జయప్రదంగా జరుగుతోంది.

ఏప్రిల్, 29వ తేదీన జిల్లా కేంద్రం, ఖమ్మంలో రాష్ట్ర కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన సభ, పెద్ద పూరేగింపు జరిగింది. ఇందులో జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షు కార్యదర్శులు, అన్ని తాలూకాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడ

దక్షిణ మధ్యరైల్వే అధికారుల వైఖరి పక్షపాతంగాను, వివక్షతోను కూడినదిగా ఉన్నదనీ ఎన్ని విజ్ఞప్తులు పంపినా బుట్టదాఖలవుతున్నవనీ, పరిస్థితిని గురించి, కేంద్ర రైల్వే మంత్రికి సవివరంగా తెలియ చేస్తానని ఏపీ ప్రయోజనం ఉండదనీ, ఏప్రిల్ 23వ తేదీన ఇక్కడ తూర్పు గోదావరి కాకినాడ పట్టణ రైల్వేప్రయాణికుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజీ పేర్కొన్నారు.

శ్రీ మంకర అప్పారావు అధ్యక్షత వహించారు.

ప్రస్తుత జనరల్ మేనేజరు రిక్రైరుకానివి ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూరు జనరల్ మేనేజరు శ్రీ జె. వి. రావును దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరుగా నియామకం చేయాలని రైల్వే మంత్రిత్వమును కోరుతూ తీర్మానించారు.

టవును రైలుస్టేషనులో పార్శిళ్లను బుక్ చేయుటం రద్దు చేసే ప్రతిపాదన వెంటనే విరమించాలని కూడ ఒక తీర్మానం ఆమోదించారు.

ముందుగా, ఆస్థానకవి కళాప్రపూర్ణ కాశీ కృష్ణాచార్య మృతికి సంతాప తీర్మానం ఆమోదించారు.

పోర్టు రైలుస్టేషను అధునికంగా మార్పు చేయుటానికి, ప్లాట్‌ఫారంపై షెల్టరునిర్మించటానికి ఇంత వరకు రైల్వే పాలక వ్యవస్థ పూనుకోనందుకు శ్రీ ఎం. శ్రీరామమూర్తి విచారం ప్రకటించారు.

శ్రీ జె. అప్పారావు, కొన్ని ఏండ్ల క్రితం నిర్మాణించబడిన క్లాక్ టవర్‌ను తిరిగి నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎం. సుబ్బారావు, సి. ఉమాకాంతరావు, పి. వీరభద్రరావు, వై. వి. కృష్ణారావు (మాజీ శాసన సభ్యుడు), సి. హెచ్. వీరభద్రరావు, డి. వి. కొత్త, జి. వి. రాజు, బి. పి. కమలం చర్చలో పాల్గొన్నారు.

వచ్చే నెల బహిరంగ సభ పెట్టాలని నిర్ణయించారు. శ్రీ కృష్ణాజీ వందన సమర్పణ చేశారు.

నెల్లూరుకు స్పెషల్ మేజిస్ట్రేట్లు

నెల్లూరు, మే 1: నెల్లూరు స్పెషల్ మేజిస్ట్రేట్లుగా ప్రభుత్వము ఈక్రింది వారిని నియమించింది:

గాదెపల్లి వెంకటశేషయ్య, చేజర్లమ్మ శ్రీరాములు (రిటైర్డు తహసీల్దారు) పి.శంకరయ్య కోట్రా ఆదిశేషయ్య (ఆంధ్రపత్రిక పి. టి. సు. విలేఖరి) పై. లక్ష్మీకాంతమ్మ, పి. ఆంజనేయులురెడ్డి గార్లు.

పిల్లు, వాలిబాలోషిల్లు, రిలేరేసు (ట్రోఫీ, విజయవాడజోను గెలుచుకున్నది. శ్రీ యస్. నాగేశ్వరరావు (పి.డబ్ల్యు.టి. నందిగామ), శ్రీ వి. పెండురంగారావు (గుడివాడ)కు జనరల్ ఛాంపియన్‌షిప్ సమంగా పంచుకున్నారు.

తిరువూరు టి.డి.ఓ. శ్రీ యస్. జ్ఞాన సుందరం, జోనల్ ఆఫీసరుహోదాలో విజయవాడజోను క్రీడాకారులకు నాయకత్వం వహించారు.

గేమ్సు: జనరల్ ఛాంపియన్‌షిప్ బిల్లుపరిషత్ బందరు యూనిట్‌కు అభించింది.

నడకకు జిల్లా పోలీసు అధికారి శ్రీ టి. సాన్నయ్య అధ్యక్షతవహించారు. కలెక్టరు సతీమణి శ్రీమతి కాలిరిగ్ జయకర్‌బాబ్స్ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

పరిషత్ చైర్మన్లు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్వాగతం చెప్పగా, కార్యదర్శి శ్రీ టి. రామిరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ.ని.)

చీరాల ఫుట్‌బాల్ పోటీలు

చీరాల టౌన్ ఫుట్‌బాల్ కమిటీవారు మే నెలలో ఫుట్‌బాల్ పోటీలు జరుపుటకు నిర్ణయించారు. జె. కృష్ణమూర్తి బాబు, ఆరుగుట్లల, ఎ. నాగేశ్వరరావు టిప్ టాప్ టీస్, వి. అంతర్వేది కార్యదర్శి. (ఒ. వి.)

బేస్తవారిపేట పంచాయతీ సమితి అధ్యక్షునిగా మూర్తిరెడ్డి ఎన్నిక

బేస్తవారిపేట, ఏప్రిల్ 28: బేస్తవారిపేట పంచాయితీ సమితి అధ్యక్షుని ఎన్నిక సమితి కార్యాలయంలో ఐటిఓ మాధవపురం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎస. రాజగోపాల్ నిర్వహించారు. శ్రీ ముతుకూరి మూర్తిరెడ్డిగారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

ఈ సమితికి ఏడు సంవత్సరములుగా అధ్యక్షులుగా నుండి, మాధవపురం అసెంబ్లీ నియోజకవర్గమునకు శాసన సభ్యులుగా శ్రీ చప్పిడి వెంగయ్య ఎన్నుకోబడినందున యీ ఎన్నిక జరిగినది.

బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ వార్షికసమావేశం

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ 10వ వార్షిక సమావేశం కాకినాడలో మే 13,14 తేదీలలో జరుగనున్న సందర్భంలో సమావేశానికి హాజరయే ప్రతినిధులకు గదులు పాయలు ఖర్చుచే నిమిత్తం, ఏప్రిల్ 11వ తేదీన శ్రీ ఎం. ఆర్. కె. మూర్తి అధ్యక్షతన 21 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటయింది.

కాకినాడ సహకార సెంట్రలు బ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. సీతారామరావు అధ్యక్షతను జరిగిన ఉద్యోగ సంఘ ప్రతినిధుల సమావేశంలో అధిక పురం, రామచంద్రపురం సహకార సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, కాకినాడలోని ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగుల ప్రతినిధులు, కాకినాడ సహకార సెంట్రల్ బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులు హాజరయారు.

వార్షిక సమావేశానికి రాష్ట్రంలోని అన్ని రకముల బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులు ఇతర రాష్ట్రాల నుండి ప్రత్యేక ఆహ్వానితులు సుమారు 200 మంది హాజరు కావలసి అంచనా.

రేపల్లె తాలూకా నేత ఎగ్రెసు సమావేశం

భట్టిప్రోలు, ఏప్రిల్ 28: రేపల్లె తాలూకా చేనేత కార్మికుల సంఘము యూనియన్‌లనుండి సమావేశము యిటీవల భట్టిప్రోలు చేనేత సహకార సంఘము భవనములో శ్రీ ఆకురాతి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది. సంస్థాగత మైన వివిధ విషయములను చర్చించారు. ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్, కార్మిక, పరిశ్రమల పునరావాసశాఖామాత్యులు శ్రీ కంటాలక్ష్మణ బాపూజీగారికిన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల జనరల్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, ఎం.ఎల్.ఎ. గారికిన్ని మీటింగులో సంయుక్తముగ సన్మానము చేయుటకు తీర్మానించారు. సన్మాన సభ సమయమునకు శ్రీ నందం జగన్నాథరావు అధ్యక్షులుగాను శ్రీ జాన్నాథుల చలపతిరావుగారు శ్రీ రాజాబత్తిని సుందరమూర్తిగారున్నూ కార్యదర్శులుగాను మరి ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

విజయవాడ తాలూకా బియ్యం వర్తకుల సంఘం

విజయవాడ, ఏప్రిల్ 30: విజయవాడ తాలూకా బియ్యం వర్తకుల సంఘం వారు యీ రోజు సాయంకాలం యిక్కడ దుర్గా భవనంలో సూతనంగా కాసన సభను ఎన్నుకోబడ్డ శ్రీయుతులు టి. వి. ఎస్. రంగనాథరావు, మరుపిల్ల చిట్టి, సి. హెచ్. వెంకటరావు, అక్కినేని భాస్కరరావు గారల గౌరవార్థం తేనేటి విందు చేశారు. విందు అనంతరం అభినందన సభ జరిగింది.

ఈ సభకు జగ్గయ్యపేట నియోజకవర్గ కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. శ్రీ కేసాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి అధ్యక్షత వహించారు.

తాలూకా బియ్యం వర్తకుల సంఘ అధ్యక్షులు శ్రీ పాన్నం నాగభూషణం స్వాగతం పలికి పుష్పమాలలు సమర్పించి సూతన వస్త్రాలు బహూకరించారు.

శ్రీయుతులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, మండియారం హనుమంతరావు, కొందూరి శర్మ ప్రసంగిస్తూ సూతన కాసన సభ్యులకు తమ అభినందనలు అందజేశారు.

కాసన సభ్యులు తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత ప్రకటించిన తరువాత సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. మధుసూదనరావు వందన సమర్పణ చేశారు.

మహిళామండలి భవనానికి శంకుస్థాపన

తెనాలి, ఏప్రిల్ 28: తెనాలి క్రొత్త పేటలో స్థానిక మహిళా మండలి తరపున రు 50,000 — వ్యయంతో నిర్మించనున్న భవన నిర్మాణానికి శ్రీ వంకినేని సుబ్బారావు (అసిస్టెంట్ ఇంజినీరు జిల్లా పరిషత్) శంకుస్థాపన గావింపబడినది.

ఈ సందర్భంలో మండలి అధ్యక్షురాలు డా. రూన్సివాణి అధ్యక్షతను సభ జరిగినది. కాసన సభ్యురాలు శ్రీమతి యింజిగ, మాజీ శాసనసభ్యులు శ్రీ తరణి రామస్వామి, నాదెళ్ల శ్రీలక్ష్మీరాజ రామసుబ్బారావు, డా. మాధవరావు, శ్రీ కన్నవేని తిలకారావు, శ్రీ బోడుపాటి నాగేశ్వరరావు మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.

మండలి కార్యదర్శిని శ్రీమతి బోడుపాటి సుభద్రాదేవి సభికులకు స్వాగతం పలికారు. అధ్యక్షులు డా. రూన్సీ వాణిగారు మాట్లాడుతూ మహిళా మండలి తరపున రు 70,000 దాకా విరాళాలు సేకరించబడినదని చెప్పారు

రాజమండ్రి టెలిగ్రాఫ్ డివిజన్ ప్రారంభం

త్వరలో క్రొత్త తపాలా భవన నిర్మాణం

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, మే 1— ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్, నేడు సాయంత్రం 6—30 గంటకు 'అప్పర్' బిల్డింగ్ పై హాలులో లోక్‌సభ సభ్యులు డాక్టర్ డి. ఎస్. రాజ అధ్యక్షతను జరిగిన ప్రముఖ పౌరులతో కూడిన సభలో రాజమండ్రి టెలిగ్రాఫ్ డివిజన్‌కు రాంచన ప్రారంభోత్సవం జరిపారు.

డివిజనల్ యింజనీరు శ్రీ డి. రామరత్నం స్వాగతమిస్తూ— గత ఫిబ్రవరి 14 నుండి నవనిజేయుచున్న యీ డివిజను ఉభయ గోదావరి జిల్లాలలో టెలిగ్రాఫ్ — టెలిఫోన్ ప్రసారాల సంరక్షణ అభివృద్ధి కొరకు కేర్పడిందన్నారు. ఈ డివిజనులో రాజమండ్రి—భీమవరం—ఏలూరు సబ్ డివిజను లుంటాయని, 4500 పోస్టులూ, 19 సాధారణ ఎక్స్ఛేంజీలూ, 8 ఆటో ఎక్స్ఛేంజీలూ, 152 పబ్లిక్ కాల్ ఆఫీసులూ, రాజమండ్రి, భద్రాచలం టెర్మినల్ పోస్టీలకూ పుండి మొత్తం 940 సిబ్బంది ఉద్యోగులతో ఈ సంస్థలో పని చేస్తుందని తెల్పారు. ఉభయ గోదావరి కృష్ణా జిల్లాలలోని వ్యాపార కేంద్రాల నడుమనిస్తూ కొన్ని కొత్త మార్గాలను కలిపి యీ డివిజను నిర్మాణంచేసి త్వరలో ఆ సౌకర్యం కల్గిస్తుందన్నారు. అమలాపురమునకు కొక టెర్మినల్ లింకూ, కొత్తపేటనుపైనుండి టెలికాలైనూ కూడావేసి ఎట్టి వరదలలోనూ నిర్విఘ్న సంబంధమునకే శాశ్వత ఏర్పాటు చేయనున్నామన్నారు.

శ్రీ అన్నీరు బుల్లయ్య, శ్రీ దాట్ల బలరామరాజుగార్లు యీ డివిజన్ ప్రారంభించుటలో సహకరించినవారి నభినందించారు.

టెలిగ్రాఫ్ డైరక్టరు శ్రీ ఎ. ఎ. రాయుడు ప్రసంగిస్తూ యీ డివిజన్ నిర్మాణం అతిశీఘ్రగతిని జరిగిందనీ, ఒదిలిచేయబడ్డ ఉద్యోగులు ఏ మాత్రమూ ఆలస్యం చేయక వెంటనే పనిలో చేరినందువల్ల పని సుకరమైనదనీ పేర్కొన్నారు. యీ ప్రాంతంలో తంతి—టెలిఫోన్ సౌకర్యాల అభివృద్ధికి డివిజన్ ప్రారంభం ప్రథమ సోపానమన్నారు.

పోస్టుమాస్టరు జనరల్ శ్రీ స్వామినాథన్ విద్యుదీకరణచేయబడ్డ డివిజన్ నామ చిహ్నమునూ—భువుగోళిక పటమునూ ఆవిష్కరణ దీపాలంకరణ స్విచ్ బటన్ నొక్కుటతో పూర్తి చేసి—తమ ప్రసంగంలో — ఎత్తుగా వెళ్లే తంతి తీగలవల్ల నడిచే యీ ప్రసార యంత్రాంగం గత 4,5 సంవత్సరాలలో భూగర్భ కేబిల్సులోకి మార్చబడుతూ రావటంవల్ల—భద్రత, అంతరాయాల నుంచి రక్షణ, యింకా ఎన్నో అదనపు సదుపాయాలు కల్గిస్తున్నదన్నారు. ఈ కేబిలు జపాన్—తెలిక్రయులలనుంచి దిగుమతి చేసుకునేవారనీ— హిందుస్థాన్ కేబిల్సు వారిచేత దిగుమతి చాలభాగం తగ్గిందనీ—యింటర్నల్ పైథరాబాదులో శంకుస్థాపన చేయబడ్డ రెండవ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభిస్తే ఆలస్యం దిగుమతే చేసుకోనవసరం పుండదనీ స్పష్టం చేశారు.

క్రొత్తగా ఏర్పాటయిన మైక్రోవేవ్ టెలిఫోన్‌లింకు ప్రధానగరాలమధ్య మాట్లాడుకోటానికి ఎంతో అదనపు సౌకర్యం కూర్చిందన్నారు. హైదరాబాదు నుంచి పూనా, బొంబాయి ద్వారా ఢిల్లీలో అట్లు మాట్లాడుకోవచ్చన్నారు. నుంచి రెండేళ్లలో యింకొత్త పద్ధతి యింకా విస్తరణలు గుంటూరు విజయవాడ, హైదరాబాదులకు రాగలదన్నారు.

రెండు మహాడేళ్లలో రాజమండ్రి ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీ నిర్మాణం పూర్తి అవటమూ—దానివల్ల అదనపు ప్రయోజనమూ గురించి చెప్పారు.

త్వరలో రాజమండ్రిలో పోస్టాఫీసు—టెలిగ్రాఫ్ కార్యాలయాల భవన నిర్మాణం ప్రారంభించవచ్చన్నారు. మంజూరయినదని తెల్పారు.

ఈ డివిజన్ త్వరలో ప్రజాదరణ పొంది వృద్ధి పొందగలదని ఆశించారు.

తర్వాత 'బంగారు సంకెళ్లు' నాటకా ప్రదర్శన టెలిఫోన్ ఎక్స్ఛేంజీ సిబ్బందిచే ప్రశంసనీయంగా నిర్వహించబడింది. కువారి కె. రత్నరమణుడి (ఏలూరు) కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది.

సభానంతరం విందు జరిగింది. (స్వ. వి.)

కూచిపూడిలో పోలీసు స్టేషన్

కూచిపూడి, మే 1— కృష్ణాజిల్లా కూచిపూడిలో క్రొత్తగా ఏర్పాటుచేసిన పోలీసు స్టేషన్‌కు బందరు డి. ఎస్. పి. శ్రీ ఫకీర్ అహమ్మద్ ప్రారంభోత్సవం చేశారు. చల్లపల్లి సి. ఐ. శ్రీ ఆంజనేయులుగార్లు కూచిపూడి ఎస్. ఐ. శ్రీ ఎస్. వారినారాయణ శాస్త్రి ప్రభృతులకు గ్రామ పెద్దలు శ్రీయుతులు డాక్టర్ వి. పేర్రీదు డాక్టర్ రామమూర్తి టి. వెంకటేశ్వరరావు పి. బి. పూర్ణచంద్రరావు పి.

పలు ప్రాంతాలలో మే దినోత్సవాలు

కార్మికవర్గాలు సంఘటితం కావాలని నాయకుల ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 1: దేశంలోని పలు ప్రాంతాలలో నేడు మే దినోత్సవాలు జరిగినట్లు వార్తలు అందినవి. అనేక రాష్ట్రరాజధానులలో పూలేగింపులు, సమావేశాలు జరిగాయి. పశ్చిమ బెంగాల్, కేరళ ప్రభుత్వాలు నేడు సెలవు దినంగా ప్రకటించాయి.

ఢిల్లీలోని గాంధీమైదానంలో సుమారు ఒక వంద కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు మే దినోత్సవ సమావేశ జరుపుకున్నారు. దేశాన్ని దారిద్ర్యం, కరువులలోకి దించి అంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదానికి దేశాన్నిఅంకితం చేసిన మతోన్మాదులకు, సిద్ధాంత విద్రోహులకు వ్యతిరేకంగా కృషి చేయగలమని కార్మికులు ప్రతిజ్ఞ పూనారు.

బొంబాయిలో

బొంబాయిలోని అనేక ప్రాంతాలలో మే దినోత్సవాలు, సమావేశాలు జరిగాయి. ధరల పెరుగుదలకు, నిరుద్యోగాన్ని పోషించేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని వారు ప్రతిజ్ఞ పూనారు. మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ ధార్వాలో జరిగిన అనేకమంది సభలో ప్రసంగిస్తూ, యునైటెడ్ కాంగ్రెసు అనుసరించిన విధానాలవలన ఆ పార్టీ అధికారం నుండి తొలగింపబడాలని తాము భావించినట్లు అన్నారు.

కాంగ్రెస్ మైదానంలో జరిగిన మరొక బ్రహ్మాండమైన సభలో హిందూజుజార్ ఏంచాయితీ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ ప్రసంగిస్తూ, కార్మిక సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెసు కార్మికులను అణచివేసే విధానాన్ని అవలంబిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆంధ్ర రాజధానిలో మే దినోత్సవాలు

హైదరాబాద్, మే 1: కార్మిక సమస్యల పరిష్కారానికై కార్మిక సంఘ నాయకులు సంఘటితంగా కృషి చేయాలని మే దినోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ హింద్ మజ్దూర్ సభ మాజీ అధ్యక్షుడు శ్రీ మహదేవ్ సింగ్ నేడిచ్చట పేర్కొన్నారు. దేశంలో త్వరిత గతిలో మారుతున్న రాజకీయ పరిస్థితిని కార్మికులు గుర్తించి దేశ భవితవ్యాన్ని తీర్చి దిద్దడంలో ఆను పాత్ర వహించాలని కూడా శ్రీ సింగ్ ఉద్బోధించారు.

పాట్నాలో

బీహారు మొదలైన క్షామ ప్రాంతాలలో అన్నార్తుల చాయా చిత్రాలు తీసుకుని కొన్ని విదేశీ టెలివిజన్ సంస్థలు లాభాలు పొందుతున్నాయని పేటిని బహిష్కరించాలని మే దినోత్సవ సందర్భంలో పాట్నాలో జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే నేడు ప్రకటించారు. భారత స్వాతంత్ర్యాన్ని, సమగ్రతను పరిరక్షించాలని విదేశీ సహాయమునకు దేశం అమ్ముడుపోవటం సహించరానిదని కూడా శ్రీ డాంగే అన్నారు.

"ప్రస్తుత క్లిష్ట సమయంలో భారత దేశానికి సహాయం చేసిన విదేశాలకు మనం కృతజ్ఞతనెల్లప్పుడూ చిరస్మరణీయంగా ఉంచుకోవాలి. అయితే దేశ శ్రేయస్సు నకు భంగకరంగా పరిణమించిన సహాయాన్ని మాత్రం ఆమోదించరాదు" అని శ్రీ డాంగే అన్నారు.

కలకత్తాలో మేదినోత్సవాలు

కలకత్తా బ్రైగేడ్‌లో బ్రహ్మాండమైన మే దినోత్సవ సమావేశ జరిగింది. రాష్ట్రమంతటా ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని దింపేందుకు పెట్టుబడిదారులు జరుపుతున్న కుట్రను నాశనంచేయాలని సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశకు పార్లమెంటు సభ్యుడు శ్రీ దివేకర్ అధ్యక్షత వహించారు. ప్రసంగించిన వారిలో ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బాసు, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జ్యోతి భట్టాచార్య మొదలైనవారు వున్నారు.

పెకింగ్ ఉత్సవాలలో మావో దర్శనం

ఎనిమిది సంవత్సరాలలో మొట్టమొదటిసారిగా మే దినోత్సవాలలో చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు సమావేశమై పాల్గొన్నారు.

మావో టాంగ్ తేని ఒక టేబిల్‌పై చూడకుండా నిలుచుండి నిల్చొనియున్నారు. అయన ప్రక్కనే రక్షణమంత్రి లిన్‌పియావో వున్నారు.

మాస్కో ఉత్సవాలలో చైనాదౌత్యాధికారుల నిరసన

మాస్కోలో జరిగిన మే దినోత్సవ ప్రదర్శనలో రష్యా విదేశాంగమంత్రి మిస్టర్ గ్రోమ్కో ప్రసంగిస్తుండగా చైనా దౌత్య అధికారులు నిలుచుని బలమైన నినాదాలు నినదించారు. వియత్నాం యుద్ధానికి సంబంధించి చైనా లో మావో అన్న కమ్యూనిస్టు లేఖలు సంఘటితం కావాలని తమ ప్రసంగంలో మార్షల్ గ్రెచ్కో అన్నారు.

మే దినోత్సవ కవాతులో రక్షణమంత్రి గ్రెచ్కో వందనస్వీకారం చేయగా ప్రధాని కోసిగిన్ రష్యా కమ్యూనిస్టుపార్టీ అధినేత బ్రెజ్నేవ్ కూడా పాల్గొన్నారు.

కొలంబోలో ప్రభుత్వ ప్రతిపక్షాల బలప్రదర్శన

కొలంబోలో మేదినోత్సవాల సందర్భంలో తమ తమ బలాబలాలను ప్రదర్శించటానికై ప్రభుత్వము ప్రతిపక్షాలు పెద్దయెత్తున ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అల్లరులు జరుగకుండా చూసేందుకు సైన్యము పోలీసులు సర్వ సన్నద్ధంగా ఉన్నారు.

ఇటీవల జరుగనంత భారీగా ప్రతిపక్షాలు శ్రీ లంకా ఫ్రీడంపార్టీ, లంకా సమసమాజ పార్టీ, కమ్యూనిస్టుపార్టీతో సహకార విభాగం వారు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన అత్యంత ఉద్రేకభరితంగా జరిగింది. అయితే ప్రభుత్వపక్షం ఏర్పాటు చేసిన ప్రదర్శన మునుపటిగాను, అత్యంత పొందికతనంతోను నిర్వహించబడింది.

విజయవాడలో 'మే' దినోత్సవం

విజయవాడ, మే 1 : విజయవాడలో యీ రోజు 'మే' దినోత్సవం సామాన్యంగా జరిగి పోయింది. పెద్ద పూరేగింపులు గాని, గంభీర వివాదాలు కాని ఏర్పడలేదు. ప్రజాసామాన్యం కూడా అంతగాలేదు.

ప్రతిపక్ష ఐక్యకార్యాచరణసమితి ఆధ్వర్యాన జరిగిన యీ సమావేశంలో ప్రసంగించిన వారు కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం యిక ఎంత కాలమో ఉండలేదని కాంగ్రెసేతర ప్రజాస్వామ్య సామ్యవాద అభిమానులందరు ఏకమై ఎంత తీవ్రంగా సమైక్య కృషి చేయగలరో అంత త్వరగా కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం పడిపోయి కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొల్పబడగలదని నమ్మకం చేశారు.

శ్రీ తమ్మిన పోతరాజు అధ్యక్షత వహించారు. శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీయుతులు ఈమని కోటేశ్వరరావు (పి. ఎస్. పి), జొన్నలగడ్డ రామలింగయ్య(ఎస్. ఎస్. పి), బూరాడ సీతారామయ్య (అతివాద కమ్యూనిస్టు), డా. ప్రకాశం చంద్ర శతవధి (ప్రజా పార్టీ) ప్రసంగించారు.

భారత్, సూడాన్ మైత్రి ఆదర్శ ప్రాయమైనది

సూడాన్ అధ్యక్షుడు అజహారి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 2 :

భారత్, సూడాన్‌లు అంతర్జాతీయ సమస్యలపై ఏకాభిప్రాయాలు కలిగి వున్నవని, రెండు దేశాలు విబంధ విధానానికి కట్టుబడి వున్నవని, అందుచేత ఈ రెండు దేశాల సంబంధాలు అంతరాతీయ మైత్రి, సదవగాహనలకు ఆదర్శ ప్రాయమైనవని సూడాన్ అధ్యక్షుడు సయిద్ ఖత్మయిల్ ఎల్-అజహారి నిన్న ఇక్కడ చెప్పారు.

సూడాన్ అధ్యక్షుడు అజహారి హైదరాబాద్ వెడుతున్న సందర్భంలో భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు విందుచేశారు.

భారత్‌తో మైత్రి వర్ధిల్లాలని సూడాన్ ప్రజలు కాంక్షిస్తున్నారని, భారత్ అందజేస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని శ్రీ అజహారి పేర్కొన్నారు.

వియత్నాం యుద్ధాన్ని, భారత్ వైఖరిని ప్రస్తావించి, మనం ఇప్పుడు సంక్లిష్టతమైన ప్రపంచంలో జీవిస్తున్నామని, ఆసియా ఖండంలో క్రూరమైన యుద్ధం కొనసాగుతున్నదని వియత్నాంలో యుద్ధాన్ని అంతమొందించి శాంతిని కొనేందుకు ఇతర శాంతికాముక దేశాలలో భారత్ కొనసాగిస్తున్న కృషిని సూడాన్ ప్రజలు ఆసక్తిలో గమనిస్తున్నారని, రొమేనియా, యుగోస్లావియా, పాలస్తీనా, దక్షిణ ఆఫ్రికా సమస్యలపట్ల భారత్ అనుసరిస్తున్న విధానం సముచితమైనదని ఆయన అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, వలస పాలనకు వ్యతిరేకమవుతున్న ప్రజల విముక్తికి భారత్ తన కృషిని కొనసాగించగలదని హామీ యిచ్చారు.

పోలీసు దౌర్జన్య విధానంపై సంయుక్త పక్షాల నిరసన

తిరువేంద్రం, ఏప్రిల్ 30 : కేంద్రం ఉద్యోగాలలోకి తీసుకోబడానికి రాజకీయ నిర్బంధిత ప్రతిపక్షాలపై పోలీసు దౌర్జన్యం జరిపించేవిధానాన్ని కట్టిపెట్టవలసిందిగా కేంద్రాన్ని తాను కోరడం జరిగిందని రాష్ట్రమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ పత్రికా విలేఖరులకు నిన్న ఇక్కడ చెప్పారు.

అధ్యర్థికి సంబంధించిన మంచి చెడ్డలపై దర్యాప్తు ఉండబడుచున్నదని రాజకీయ నిర్బంధకు చెందినది మాత్రంగా ఉండరాదని ఆయన చెప్పారు.

విశాఖపట్నం మంత్రి వర్గాలవల్ల వేలు

ఎన్. ఎం. జోషి ప్రకటన

రాంచి, మే 1 : యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గాలు ఏర్పడటం మంచికే వచ్చిందని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎం. జోషి నేడిచ్చట ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఈ విధంగా కొత్తశక్తులు సంఘటితమై అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘటిత కార్యక్రమం ఉంచగలిగితే విశ్రమ మంత్రివర్గం గురించి భీతిలాంటి యోచించ వచ్చునని శ్రీ జోషి అన్నారు.

బీహార్ మంత్రివర్గానికి ఇప్పుడు ప్రజల సహకారం ఎంతో అవసరం. లవివితి, బ్లాకు మార్కెట్ మొదలైన వాటిని ఎదుర్కొనాలంటే ప్రజలు తమ తమ హక్కులను సక్రమంగా వాడుకొనాలి అని గూడ శ్రీ జోషి అన్నారు.

దిగుమతుల కొత్త విధానం

పారిశ్రామిక వర్గాల హర్షం

బొంబాయి మే 2 : భారత ప్రభుత్వం ప్రకటించిన కొత్త దిగుమతుల విధానంద్వారా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ బహుళ అవసరాలు తీర్చడానికి, ఉత్పత్తిని గరిష్టం చేయడానికి ఉత్తమ ప్రయత్నం జరుగుతున్నందుకు అఖిలభారత దిగుమతిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సి. షా నేడు తన హర్షం ప్రకటించాడు.

దిగుమతులను సడలించడంవల్ల, ఉత్పత్తులు పెంగి, ధరలు తగ్గడానికి సహాయం జరుగగలదని, పారిశ్రామికులదీర్ఘ కాలిక ప్రతిపదికపై ఉత్పత్తి పరకాలు వేసుకొనడానికి వీలుపడగలదని కూడా అన్నారు. అందుబాటులో వున్న విదేశమారకాన్ని పరిశ్రమలు పరస్పరం సూర్పు చేసుకొనే వెసులుబాటు ఇవ్వటంకూడా సమర్థనీయమని అన్నారు.

భారత్‌కు నెదర్లాండ్స్ సాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: నెదర్లాండ్స్‌కు చెందిన "భారత్ లోయర్ సహాయ సంస్థ" వారు ఉత్తర ప్రదేశ్, బీహార్‌లోని దుర్భిక్ష ప్రాంతాలకు 2150 టన్నుల బియ్యం, 150 టన్నుల గోధుమలు సహాయంగా పంపుతున్నారు. దీనిలో 800 టన్నుల బియ్యం ఇప్పటికే బీహారుకు రవాణా చేయబడినవి.

క్షామంపై వీరోచిత పోరాటం

బీహారు ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, మే 1 : ధనాగారంలోనూ, ధాన్య గిడ్డంగులలోనూ నిల్వలులేనిస్థితిలో కాంగ్రెసు ప్రభుత్వం తమకు ఏర్పడిన ఆప్రమత్తపరిస్థితిని, బీహారు రాష్ట్రంలో నెలకొన్న క్షామపరిస్థితిని తమ ప్రభుత్వం వీరోచితంగా ఎదుర్కొంటున్నదని ముఖ్యమంత్రి శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా నిన్న యిచ్చిన ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రజల సంపూర్ణ సహకారంతో 5 కోట్ల మంది బీహారు ప్రజలను ఆకలిచావుల నుండి రక్షించగలమనే నమ్మకం తమకు వున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం నీరులేక, ధాన్యంలేక, పశువులు మేతలేక, విత్తనాలులేక బాధపడుతున్న 18000 గ్రామాలకు సహాయాలు అందజేయటంలో ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

అనుమతి లేనిదే విద్యాసంస్థలలోకి ప్రవేశించరాదని తాము పోలీసులకు ఆదేశాలు ఇచ్చినని, తమకు విద్యార్థి సమాజంపై సానుభూతి కలదని ఆయన చెబుతూ, చట్టవ్యతిరేక చర్యలను సహించబోమని హెచ్చరించారు.

సహాయం పెంచాలి

కర్పూరీఠాకూర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 1 : దుర్భిక్ష పీడితమైన బీహార్‌కు నెలవారీ ఆహార ధాన్యాల కేటాయింపు 2.25 లక్షలకు పెంచినా అది ఏ మాత్రం చాలదనీ, ఈ ఏడాది సెప్టెంబరు వరకూ రాష్ట్రానికి కనీసం సరిపడేటంత మూడు లక్షల టన్నులు సమకూర్చాలనీ, బీహార్ ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ నిన్న యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

బీహార్‌లో ఆహారం, మంచినీరు పరిస్థితి రోజురోజుకూ దినదినాభివృద్ధి చెందుతూ, దేశంలోని స్వచ్ఛంద సంస్థలూ రాష్ట్రానికి చురుకుగా సహాయ పడవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

ఎన్. సి. సి. కేడెట్లకు ప్రత్యేక శిక్షణ

కేరళలో కోర్సు నిర్వహణ

త్రివేంద్రం, మే 1 : ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, పాండిచ్చేరీ, కేరళలకు చెందిన 143 మంది ఎన్. సి. సి. కేడెట్లు యిక్కడికి 18 మైళ్ల దూరంలో వున్న వెయ్యర్‌డాం ప్రాంతంలో జరుగుతున్న పథమ మాండలిక నాయకత్వ కోర్సులో పాల్గొంటున్నారు.

21 రోజులపాటు సాగే ఈ కోర్సు ఏప్రిల్ 22న ప్రారంభమైనది. కేరళ, లక్షద్వీపుల ఎన్. సి. సి. డైరెక్టర్ కమ్యోడోర్ ఎల్. ఎన్. జేసుదాసన్ నిర్దేశంలో ఈ కోర్సు సాగుతున్నది.

ప్రత్యేకించి ఎన్నిక చేసిన కాడెట్లలో నాయకత్వ లక్షణాలు మెరుగుపరచటానికి, సైనిక విషయాలలో శిక్షణ గరపటానికి, సాహసదృష్టి మానసిక అప్రమత్తత, చొరవ కలుగజేయడానికి ఈ కోర్సు ఉద్దేశించబడింది.

కొంబో, మే 1 : ప్రధాని డక్లీ సేనాయకే ఇప్పుడు రాజీనామా చేసి, ప్రజలు తమ ఇష్టానుసారం ప్రభుత్వాన్ని ఎన్నుకొనేందుకు అనుమతించడం అత్యంత గౌరవప్రదమైన విషయమని ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి సిరిమావో బండారనాయకే పేర్కొన్నారు.

సమాచార శాఖ 3 భాగాలుగా విభజన

ఒక మంత్రిచే సమన్వయం: చాందా సంఘం తాజా నివేదికలో సిఫార్సులు

న్యూఢిల్లీ, మే 2:

వివిధ శాఖల సమన్వయంపై చాందా సంఘం తాజాగా సమర్పించిన ఆఖరి నివేదిక ప్రభుత్వ ఆమోదం పొందినట్లయితే, సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ దాదాపు రద్దయిపోతుంది.

సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖను, పత్రికల విభాగం, దృశ్య, శ్రవణ సాధనల విభాగం, ప్రచురణల విభాగాలుగా విభజించాలని చాందా సంఘం సిఫార్సు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ నివేదికను ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నది.

పత్రికల విభాగం, విదేశీ ప్రచార విషయాలు కూడా నిర్వహించాలని సంఘం సిఫార్సు చేసింది.

ఈ మూడు విభాగాలను నిపుణులు నిర్వహించాలని నివేదికలో పేర్కొనబడింది.

విరులు కేంద్రీకృతం కావాన్ని సంఘం ప్రధానంగా దుయ్యబట్టినట్లు భావింపబడుతున్నది.

ప్రెస్ ఇన్ఫర్‌మేషన్ బ్యూరో ప్రాంతీయ కార్యాలయాలను లక్ష్యం చేయాలని, అంతే కాక వాటికి ప్రస్తుతం వున్న వాటికన్నా ఎక్కువ అధికారాలు యివ్వాలని నివేదిక సిఫార్సు చేసింది.

ఆల్ ఇండియా రేడియోను కార్పొరేషన్‌గా మార్చాలన్న తన మునుపటి సిఫార్సును చాందా సంఘం ఈ నివేదికలో కూడా పునరుద్ఘాటించింది.

మూడు విభాగాల కృషిని అంచనా వేసేందుకు ఒక యంత్రాంగాన్ని నెలకొల్పాలని సంఘం సిఫార్సు చేసింది. ఈ మూడు విభాగాల పనిని ఒక మంత్రి సమన్వయం చేయాలని నివేదిక పేర్కొన్నది.

—:o:—

గ్రీస్‌లో భూకంపం: 8 మంది మృతి

ఏథెన్స్, మే 2 : గ్రీస్‌లో ఉత్తరభాగంలో నిన్న భూకంపం సంభవించిన ఫలితంగా ఎనిమిదిమంది గ్రామీణులు మరణించగా, మరి 40 మంది గాయపడ్డారు.

23 గ్రామాలలో ఈ భూకంపం సంభవించగా నాలుగు గ్రామాలు ధ్వంసమైనవి.

3000 ఇళ్లు కూలిపోయాయి. గోట్సిస్ గ్రామంలో వున్న చర్చి కూలిపోయింది చర్చిలో ప్రార్థనలు జరుపుతున్నవారిలో ఎనిమిదిమంది గాయపడ్డారు.

భూకంపం బాధితులకు ఆశ్రయాలు వెంటనే సహాయ కార్యక్రమాలు అమలు జరపడం ప్రారంభించారు.

గ్రీస్‌లో భూమి పంపకం

కొత్త ప్రభుత్వం ప్రకటన

ఏథెన్స్, మే 2 . పురపాలక సంఘాల యాజమాన్యంలో వున్న భూములను భూమి లేని రైతులకు పంపిణీ చేయబడుతుందని, పరిశ్రమలు, వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు తమ ఉద్యోగులకు ఈస్టర్ పండుగ సందర్భంగా బోనసులను వెంటనే చెల్లించాలని గ్రీస్‌లో కొత్త సైనిక ప్రభుత్వం ప్రకటించింది. కొత్త ప్రభుత్వం ప్రజల అభిమానం చూరగొనడానికి పై చర్యలు తీసుకున్నది. ఏథెన్స్ నగరంలో నిన్న మే దినోత్సవం సందర్భంగా మామూలుగా జరిగే పూరేగింపులుగాని సభలుగాని జరుగలేదు.

మునిసిపల్ డిప్యూటీ డైరెక్టర్ మృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మే 2: రాష్ట్ర మునిసిపల్ పరిపాలనశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ బి. ఎన్. వాసుదేవన్ నిన్న సాయంత్రం ఇక్కడ పరమపదించారు. ఆయన వయస్సు 54 సంవత్సరాలు. కొన్నిరోజుల క్రితం చికిత్స నిమిత్తం ఆయన ఇక్కడ జనరల్ హాస్పిటల్‌లో చేరారు. శ్రీ వాసుదేవన్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, వృద్ధ తల్లి ఉన్నారు.

శ్రీ వాసుదేవన్ లోగడ గుంటూరు మునిసిపల్ కమిషనర్‌గా పనిచేసి ప్రజల మన్ననను పొందారు.

ప్రధాని తీర్పు అంగీకరించాలి

సంత్ ఫతేసింగ్ ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 30 : చండీఘర్, భాక్రా విషయమై ప్రధాని మధ్యవర్తిత్వాన్ని పంజాబు ప్రజలు ఆమోదించి గౌరవిస్తారని అకాలీ నాయకుడు సంత్‌ఫతేసింగ్ నేడిచ్చట పేర్కొన్నారు.

ఇదివరకే పంజాబు, హర్యానా ప్రభుత్వాలు రెండూ ప్రధాని మధ్యవర్తిత్వానికి ఆమోదించాయి, కాబట్టి దానికి కట్టుబడి ఉండాలని విలేఖరులతో మాట్లాడుతూ సంత్‌ఫతేసింగ్ అన్నారు. "ఇదివరకు చేయబడిన వాగ్దానానికి మేము యిప్పటికీ కట్టుబడి ఉంటాము. ప్రధానిపై మాకు పూర్తి విశ్వాసం ఉన్నది. అయితే ఆమె నిశ్చితంగా త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటించాలి" అని ఆయన అన్నారు.

పంజాబు, హర్యానాల మధ్య గల సరిహద్దు వివాదాలను పరిష్కరించటానికి ఒక సంఘాన్ని నియమించాలి. పంజాబుకు చెందవలసిన కొన్ని పంజాబీ భాషా ప్రాంతాలు హర్యానాకు వెళ్లినవని ఆయన అన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక గురించి ఆయన ప్రస్తావించి తమ పార్టీ ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకా సుబ్బారావును బలపర్చగలదని ప్రకటించారు. రాష్ట్రపతి ఎన్నికలలో పూర్తి ప్రయత్నిస్తామని ఆయన నిరసించారు.

ఆ తరువాత సిక్కుల మహాసభలో ప్రసంగిస్తూ ఆయన సంయమనం ఉండాలనీ అన్నారు. కలకత్తాలో మార్చి 27, 29ల మధ్య జరిగిన సంఘర్షణలు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అని సంత్‌ఫతేసింగ్ అన్నారు.

ప్రైవేట్ రంగంలో ఔషధాల ఫ్యాక్టరీ నిర్మాణం

భారత్, బల్గేరియాల ఒప్పందం

న్యూఢిల్లీ, మే 2

భారత్‌లోని ఒక ప్రైవేటు సంస్థతో కలసి బల్గేరియా సంస్థ ఔషధాల ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై నిన్న ఇక్కడి ఒప్పందం కుదిరింది బల్గేరియా సంస్థ ఒక ప్రైవేటు సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే ప్రథమం

బల్గేరియా ఎక్స్‌పోర్ట్ సంస్థ తరఫున బల్గేరియా విదేశవాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. క్లిట్‌మాన్ ఈ ఒప్పందం మీద సంతకం చేశారు.

బల్గేరియా అందజేసే 150 లక్షల డాలర్ల నుంచి ఈ ఫ్యాక్టరీకి పెట్టుబడి కేటాయిస్తారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సకు వినియోగించే గమ్మాగ్లోబులిన్, అల్బుమిన్ అవుషధాలను ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి చేస్తుంది. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు కాగల పెట్టుబడిలో 49 శాతం మేరకు బల్గేరియా సంస్థ సహకారం అందుతుంది.

23 లక్షల రూపాయల పెట్టుబడితో నెలకొల్పే ఈ ఫ్యాక్టరీ ప్రథమ దశలో సాలీనా 230 కిలోగ్రాముల గమ్మాగ్లోబులిన్, 300 కిలోగ్రాముల అల్బుమిన్ ఉత్పత్తి చేస్తుంది. రెండవదశలో ఇతర ఔషధాల తయారీ ప్రారంభించబడుతుంది. మొత్తం ఉత్పత్తిలో సగానికంటే ఎగుమతి చేస్తారు. గమ్మాగ్లోబులిన్, అల్బుమిన్‌లకు అంతర్జాతీయ మార్కెట్ వున్నది. గమ్మాగ్లోబులిన్ ఎగుమతి ద్వారా సాలీనా 30 లక్షల విదేశ మారక ద్రవ్యం లభిస్తుంది.

—:o:—

సంప్రతింపులద్వారా సమస్య పరిష్కారం

కొల్హాపూర్, ఏప్రిల్ 30: కార్మిక రంగాలలో జటిలమైన సమస్యల పరిష్కారంలో పరస్పర సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వవలసిన సమయం ఆసన్నమైనదని మైసూరు గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేడిచ్చట పేర్కొన్నారు.

పరస్పర సంప్రతింపుల సంస్థలు శాశ్వతమైనవిగా ప్రాచుర్యమైన నిర్ణయాలు తీసుకునే పనిలో కార్మికుల ప్రతినిధులు యజమానుల ప్రతినిధులు సమాన సంఖ్యలో ఉండాలని పిల్లలకు పుట్టినరోజు సందర్భంగా 17 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గిరి అన్నారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor S Sambhu Prasad, Phone : Vijayawada 5667, 6226.

మమతలను విభజించి మనుష్యులను వేరుచేయడమే దైవానికి వేడుక.

7 వ వారం

విశ్వశాంతివారి

కరుణామయి

నిర్మాత.. U. విశ్వేశ్వరరావు, B.Sc.

దర్శకత్వం.. C.S. రావు, B.A. (Litt)

సంగీతం.. K.V. మహాదేవన్

సెన్సేషనల్ పిక్చర్స్ :- ఆంధ్ర జ్యోతి పిక్చర్స్
వైజాగ్. వాణీఫిలిమ్స్, టి.డి.ఓ. జయలక్ష్మి పిక్చర్స్
గుంటూరు జిల్లా. విశ్వశాంతి సర్క్యూట్స్ విజయవాడ
నెల్లూరు జిల్లా.. మాధవి పిక్చర్స్ (జ్యోతి పిక్చర్స్ లిమిటెడ్)
మైసూరు... సదరన్ మూవీస్, బెంగుళూరు.

J. THEE PUBLICITIES

RAMDAS.K